APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | శుక్రవారం | 30 జనవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 144 | పేజీలు : 12 | వెల : 5/-



## ఛత్తీస్‌గడ్ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి

2లో

## మీరే రండి!

### నేడు నేను రాలేను



- మున్సిపల్ ఎన్నికలతో బిజీగా ఉన్నా
- ఇకముందు విచారణకు సహకరిస్తా
- నోటీసులను ఎర్రవల్లికి పంపించండి
- విచారణ కూడా ఇక్కడే చేపట్టాలి
- సిట్ నోటీసులకు కెసిఆర్ సమాధానం

2లో

## నిండు జాతర!

### గద్దె చేరిన సమ్మక్క తల్లి



- సకుటుంబ సపరివారంతో కొలువుదీరిన వనదేవతలు
- గురువారం రాత్రి చిలకలగట్టు నుంచి ఏతెంచిన సమ్మక్క
- ములుగు ఏఎస్పీ సుధీర్ కేకన్ గాల్లో కాల్పులతో స్వాగతం
- దారిపొడవునా జేజేలు పలికిన అశేష భక్త జనవాహిని
- అడవితల్లి ప్రతిరూపాన్ని చూసేందుకు పోటీపడిన భక్తులు
- అమ్మవారి ఆగమనంతో పతాకస్థాయికి చేరిన జాతర
- ఆదివాసీ ఆరాధ్యదైవం రాకతో పులకించిన జాతర పరిసరాలు

2లో





# గుడ్లెర్రజేసిన గులాబీలు



- కెసిఆర్‌కు నోటీసులపై బిఆర్ఎస్ మండిపాటు
- నిజామాబాద్ జిల్లాలో పెల్లుబికిన నిరసనలు
- వేల్పూరులో వేముల ఆధ్వర్యంలో ఆందోళనలు
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో ఊరేగింపు
- నాలుగు బాటల కూడలిలో దిష్టిబొమ్మ దహనం
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై హరీష్ రావు ఆగ్రహం

**నిజామాబాద్/హైదరాబాద్ - నీలగిరివార్త :**



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసు జారీ చేయడంపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను ప్రజలు సహించబోరని ఆయన అన్నారు. సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ తన స్వగ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను వేల్పూర్‌లో దగ్ధం చేశారు. ఉద్యమ నాయకుడిగా, రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లో తీవ్ర అభద్రతా భావం పెరిగిపోయిందని, తన ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో కప్పిపుచ్చుకునేందు సిట్‌లు, కమిషన్ల పేరుతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపుతున్నారని మండిపడ్డారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై హరీష్ రావు ఆగ్రహం**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీచేయడంపై ఆ పార్టీ వర్గాలు మండిపడ్డాయి. ఇది పూర్తిగా కక్షపూరిత రాజకీయమని విమర్శించారు. సిఎం రేవంత్‌రెడ్డి చిల్లర

మిగతా 2వ పేజీలో...



## కెసిఆర్‌కు నోటీసులు కక్షసాధింపు చర్య

- ఇది ప్రతీకారం తప్ప మరోటి కాదు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్ :** విచారణల పేరుతో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడని, నోటీసులతో చరిత్రను చెరిపేయలేరని కేటీఆర్ వెల్లడించారు. ఇది విచారణ కాదు.. ఇది ప్రతీకారం. ఇది న్యాయం కాదు.. ఇది రాజకీయ

మిగతా 2వ పేజీలో...



## జీడీపీ వృద్ధి రేటు 7.2 శాతం

- పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే
- ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

2లో



## అదృష్టం ఒక్కటే సరిపోదు!

- కృషి, లక్ష్యం విజయం ఉంటేనే సాధ్యం
- గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం
- హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సిఎం రేవంత్

**హైదరాబాద్- నీలగిరివార్త:**

విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు. ఈ మేరకు విద్యార్థులతో తన

మిగతా 2వ పేజీలో...



## స్కామ్‌లకు కేంద్రంగా తెలంగాణ

- కుంభకోణాలు, అవినీతి వ్యవహారాలు
- టీవీ సిరియల్‌లా సాగుతున్న ట్యాపింగ్
- మంత్రుల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు
- మండిపడ్డ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్

2లో



## మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు యాప్

2లో

## దాదాకు కన్నీటి వీడ్కోలు

- అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు
- ప్రభుత్వ లాంఛనాలతో దివంగత నేతకు వీడ్కోలు
- కేంద్రహోంమంత్రి అమిత్ షా తదితరుల నివాళి

**ముంబై :** అశ్రునయనాల మధ్య దివంగత మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు ముగిశాయి. గురువారం ఉదయం పుణెలోని బారామతి సమీపంలోగల విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. పవార్ పెద్దకుమారుడు అంత్యక్రియలను నిర్వహించారు. అంతకముందు.. కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ నితిన్ నబిన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ శ్రద్ధాంజలి ఘటించారు. తమ అభిమాన నేతకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రతిష్ఠాన్ మైదానానికి ప్రజలు పోటెత్తడంతో ఆ ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది. ప్రభుత్వ లాంఛనాల నడుమ తండ్రి చితికి ఆయన కుమారుడు నిప్పంటించారు. అజిత్ పవా



ర్‌కు తుది వీడ్కోలు పలుకుతూ ఆయన భార్య సునేత్ర, ఇతర కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. అజిత్ పవార్‌ను కోల్పోయినందుకు పార్టీ నేతలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. బుధవారం విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో చేపట్టారు. గురువారం ఉదయం

మిగతా 2వ పేజీలో...

### కాకతీయ కళ ఉట్టిపడేలా

## వరంగల్ విమానాశ్రయం

- మామునూరు ఎయిర్‌పోర్టు మరో ముందడుగు!
- భూసేకరణ పత్రాలు ఎయిర్‌పోర్టు అథారిటీకి
- విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌కు అందజేత
- త్వరలో పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామని వెల్లడి





**హైదరాబాద్- నీలగిరివార్త:**

వరంగల్ మామునూరు విమానాశ్రయ అభివృద్ధి కోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసింది. సేకరించిన భూములను నేడు బేగంపేట్ విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్ మోహన్ నాయుడుకు అధికారికంగా అప్పగించారు. ఈ భూముల అప్పగింత కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, ప్రభుత్వ సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి,తెలంగాణ ప్రభుత్వ విమాన యాన విభాగం డైరెక్టర్ భారత్ రెడ్డి హాజరయ్యారు. అలాగే రవాణా, రోడ్లు / భవ నాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రోడ్లు / భవనాలు మరియు రవాణా శాఖల సీనియర్ అధికారులు, భారత విమానాశ్రయాల అథారిటీ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి

మిగతా 2వ పేజీలో...

# నేటి విచారణకు రాలేను

## సిట్ నోటీసులకు కెసిఆర్ సమాధానం



**హైదరాబాద్- నీలగిరివార్త:** సిట్ నోటీసులపై తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు స్పందించారు. ఈ మేరకు గురువారం సిట్ అధికారులకు ఆయన లేఖ రాశారు. నేటి విచారణకు హాజరు కాలేనని ఆ లేఖలో కేసీఆర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. ఆ లేఖలో కేసీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 'మున్సిపల్ ఎన్నికల నామినేషన్ పక్రియలో బిజీగా ఉన్నాను. నామినేషన్ల దాఖలుకు రేపే ఆఖరి రోజు. పలువురు అభ్యర్థులకు బీఫాంలు ఇవ్వాల్సి ఉంది. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు కేసీఆర్ స్పందించారు. సిట్ నోటీసులకు కేసీఆర్ ప్రత్యుత్తరం పంపారు. శుక్రవారం విచారణ రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు రేపే చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచారణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లికే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు.

# మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు యాప్

**హైదరాబాద్- నీలగిరివార్త:** తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఫిర్యాదులు చేయడానికి ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా సులభంగా ఫిర్యాదు నమోదు చేయవచ్చు. అలాగే.. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయొచ్చని ఎస్ఈసీ పేర్కొంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పక్రియ ప్రారంభమైంది. మొత్తం 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్లకు అధికారులు ఎన్నికలు నిర్వహించను న్నారు. ఫిబ్రవరి 11వ తేదిన పోలింగ్ జరగనుంది, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# దాదాకు కన్నీటి వీడ్కోలు

మొదటిపేజీ తరువాయి..



ప్రారంభమైన అంతిమ యాత్రలో వేల మంది అభిమానులు పాల్గొన్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఎపి మంత్రి నారా లోకేష్ సహా చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.బారామతి విమానాశ్రయం దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ (66) మరణించారు. ఈ దుర్ఘటనలో మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. అజిత్ పవార్ మృతదేహాన్ని మంగళవారం రాత్రి పుణ్యశ్లోక అహిల్యాదేవి ఆస్పత్రి నుంచి.. కాటేవాడిలోని ఇంటికి తరలించారు. ఉదయం 9గంటలకు విద్యా ప్రతిష్ఠాన్ క్యాంపస్ నుంచి అంతిమయాత్ర మొదలైంది. పూలతో అలంకరించిన రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ప్రధాన రోడ్ల గుండా ఈ యాత్ర సాగింది. 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ అభిమానులు నినాదాలు చేశారు. తర్వాత భౌతికదేహాన్ని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌కు చేర్చారు. అక్కడ రాష్ట్ర లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. అజిత్ పవార్ కుమారులు చివరి క్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, శరద్ పవార్, సుప్రియా సూలే సహా అన్ని పార్టీల నేతలూ పాల్గొన్నారు.

# కాకతీయ కళ ఉట్టిపడేలా వరంగల్ విమానాశ్రయం

మొదటిపేజీ తరువాయి..

రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ, దేశంలో ప్రాంతీయ వైమానిక అనుసంధానాన్ని విస్తృతంగా పెంచుతూ సామాన్య ప్రజలకు విమాన ప్రయాణాన్ని సులభతరం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మామునూరు విమానాశ్రయాన్ని త్వరితగతిన కార్యాచరణలోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. భూసేకరణను సమయపాలనతో, సమర్థవంతంగా పూర్తి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. భూముల అప్పగింత అనంతరం మామునూరు విమానాశ్రయ అభివృద్ధి వ్యయం మొత్తాన్ని భారత విమానాశ్రయాల అథారిటీ భరిస్తుందని తెలిపారు. ప్రతిపాదిత ప్రాజెక్టులో 2,500 మీటర్ల రన్‌వే, టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, అగ్నిమాపక మరియు భద్రతా సదుపాయాలు, అనుబంధ మౌలిక వసతుల నిర్మాణం ఉంటుందన్నారు. నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుంచి 2 నుండి 2.5 సంవత్సరాలలో విమానాశ్రయాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మామునూరు విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని కాకతీయుల శిల్పకళా, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపకల్పన చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఇది కేవలం రవాణా సదుపాయంగా కాకుండా, ప్రాంతీయ గుర్తింపును ప్రతిబింబించే ప్రతీకగా నిలుస్తుందన్నారు. శంషాబాద్ విమానాశ్రయాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ, అదే విధంగా మామునూరు విమానాశ్రయం వరంగల్‌తో పాటు ఉత్తర తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దిశానిర్దేశర చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మామునూరు విమానాశ్రయానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేశారు. నిజాం పాలన కాలంలో 1930లో నిర్మితమైన ఈ విమానాశ్రయం స్వాతంత్ర్యానికి ముందు దక్షిణ భారతదేశంలో అతిపెద్ద విమానాశ్రయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఒకప్పుడు ప్రధాన వైమానిక కేంద్రంగా ఉన్న మామునూరు విమానాశ్రయాన్ని పునరుద్ధరించడం ద్వారా వరంగల్ చారిత్రక ప్రాధాన్యతను తిరిగి తీసుకురావడంతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. భూసేకరణను పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేయడం రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని అన్నారు.

# ఛత్తీస్‌గడ్ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి



**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్ మరోమారు రక్తమోడింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. బీజాపూర్ జిల్లా దక్షిణ భాగంలోని అడవీ ప్రాంతంలో గురువారం ఉదయం 7 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుండి ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను, ఎకె47 రైఫిల్, 9ఎంఎం పిస్టల్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆపరేషన్ కొనసాగుతోందని అన్నారు. జనవరి 3న బస్తర్ ప్రాంతంలోని బీజాపూర్ సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పద్నాలుగు మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో సుమారు 22మంది మావోయిస్టులు మరణించారు.





# నిండు జాతర!

- మేడారం చేరిన సమ్మక్క తల్లి
- చిలకలగట్టు నుంచి తరలింపు
- గౌరవసూచకంగా ములుగు ఎస్పీ గాల్లోకి కాల్పులతో స్వాగతం
- భక్తుల నీరాజనం మధ్య గద్దెను అధిష్టించిన సమ్మక్క
- నేడు మొక్కులు అప్పగించనున్న భక్తులకు అవకాశం



**మేడారం(ములుగు)- నీలగిరివార్త :** ఆసియాలోనే పెద్దదైన మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆదివాసీలు దేవతామూర్తిగా కొలిచే సమ్మక్క గద్దెపై కొలువుదీరింది. శుక్రవారం చిలుకల గుట్ట వద్ద పూజుల చేసిన పూజారులు మేడారానికి సమ్మక్కకు తీసుకొచ్చారు. తల్లికి గౌరవసూచకంగా ములుగు ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ గాల్లోకి కాల్పులు జరిపారు. రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతరలో సమ్మక్క రాకతో భక్తజనం పులకించిపోయింది. బుధవారం సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులు గద్దెలపై చేరుకున్నారు. సమ్మక్క రాక సందర్భంగా శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. భక్తులు ఎదురుకోళ్లతో స్వాగతం పలుకగా.. డోలు, వాయిద్యాల నడుమ కోలాహలంగా గద్దెనెక్కింది సమ్మక్క. సమ్మక్క తల్లి కూడా రావడంతో భక్తజనం ఆమెను దర్శించుకొని, ఆశీర్వాదాలు తీసుకునేందుకు పోటీపడుతున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి పొరుగు రాష్ట్రాల నుంచి మేడారం జాతరను తిలకించేందుకు భారీగా భక్తులు తరలి రావడంతో మేడారంలో గద్దెల ప్రాగణం కిటకిటలాడుతోంది. జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సర్పించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# స్కామ్‌లకు కేంద్రంగా తెలంగాణ

- కుంభకోణాలు, అవినీతి వ్యవహారాలు
- టీవీ సిరియల్‌లా సాగుతున్న ట్యాపింగ్
- మంత్రుల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు
- మండిపడ్డ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలో స్కామ్‌లు వేగంగా పరిగెడుతు న్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లా డుతూ ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారని.. కానీ అమలు కావడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచినా, వైఫల్యాలను మెరుగుపరచడానికి కాలయాపన చేస్తున్నారనివ్యాఖ్యానించారు. తెలంగాణలో కుంభకోణాలు, అవినీతి, మంత్రుల మధ్య గొడవలు రోజువారీ వార్తలుగా మారాయని లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్రం స్కామ్‌లకు పరిశోధన కేంద్రంగా మారిందని ఆయన అన్నారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రోజువారీ టీవీ సీరియల్‌గా మార్చారని, రోజుకో పేరును ప్రస్తావిస్తూ సిట్ పేరిట కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను శిక్షించిన పాపాన పోలేదని ఎంపీ విమర్శించారు. తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందనే అనే భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి గేమ్ ఆడుతున్నాయని ఎంపీ ఆరోపించారు. మున్సిపాలిటీలలో కనీస సదుపాయాలు కల్పించడం లేదన్నారు. 106 మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్ని కోట్లు ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం స్మార్ట్ సిటీ, పట్టణాల అభివృద్ధి కోసం పని చేస్తోందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. బీజేపీకి ఓటు వేస్తేనే ప్రోగ్రెస్ జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఒక వర్గాన్ని సంతోషపరచడం కోసమే పని చేస్తోందని ఆరోపించారు.

# అదృష్టం ఒక్కటే సరిపోదు!

మొదటిపేజీ తరువాయి..

ఆలోచన లను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు. విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలం గాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు రావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థు లను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు.

# గుడ్లెర్రజేసిన గులాబీలు

మొదటిపేజీ తరువాయి..

రాజకీయాలకు పరాకాష్ఠ అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే అని హెచ్చరించారు. ఈ మేరకు హరీష్‌రావు తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్‌రావు తన పోస్టులో పేర్కొన్నారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలంపాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. అలాంటి చరిత్రాత్మక నాయకుడిపై బురద చల్లాలని ప్రయత్నించడం అంటే సూర్యునిపై ఉమ్మి వేసే ప్రయత్నమేనని మండిపడ్డారు. పరిపాలనలో చేతకానితనంతో ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు, సింగరేణి బొగ్గు కుంభకోణం మరకల నుంచి దృష్టి మళ్లించేందుకు, సిట్ పేరుతో నోటీసులు జారీచేయడం రేవంత్ రెడ్డి చిల్లర, చౌకబారు రాజకీయాలకు పరాకాష్ట అని హరీష్‌రావు విమర్శించారు. ఇలాంటి రాజకీయ వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ది పొందవచ్చని భావించడం రేవంత్‌రెడ్డి రాజకీయ దివాళాకోరు తనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. చరిత్రను సృష్టించిన నాయకుడు కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అని హరీష్‌రావు మండిపడ్డారు. అధికారం శాశ్వతం కాదని, తెలంగాణ సమాజమంతా కేసీఆర్ వెంటే ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదని, ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

# కెసిఆర్‌కు నోటీసులు కక్షసాధింపు చర్య

మొదటిపేజీ తరువాయి..

దురు ద్దేశం. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరు. తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ఈ కక్షసాధింపు రాజకీయాలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది.'చావు నోట్లో తలబెట్టి.. కేసీఆర్ సచ్చుడో – తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్. సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ కేసీఆర్. అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్దాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం' అని కేటీఆర్ అన్నారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తాం. తెలంగాణ చరిత్రను విచారణలతో కాదు.. ప్రజల తీర్పుతోనే రాస్తారు' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# జీడీపీ వృద్ధి రేటు 7.2 శాతం

- పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే
- ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ - నీలగిరివార్త:** దేశ ఆర్థిక గమనానికి దిక్సూచిగా నిలిచే ఆర్థిక సర్వేను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025-26 ఆర్థికసర్వే ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తర్వాత రాజ్యసభలో కూడా మంత్రి సర్వేను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ సాధించిన అభివృద్ధి, ఎదురైన సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక విషయాలను ఆర్థిక సర్వేలో ప్రస్తావిస్తారన్న విషయం తెలిసిందే. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ రియల్ జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని ఆర్థిక సర్వే తేల్చింది. సుస్థిర దేశీయ డిమాండ్, స్థూల ఆర్థిక అంశాలు సానుకూలంగా ఉండటంతో భారత ఆర్థిక ప్రగతికి ఢోకా లేదని ఆర్థిక సర్వే తేల్చింది. ఈ సర్వే ప్రకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది. ప్రతికూల అంశాల ప్రాబల్యం కొనసాగు తోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక ప్రగతి ఓ మోస్తరు స్థాయిలోనే కొనసాగుతుంది. స్థూలంగా చూస్తే వస్తువుల ధరలు ఈ ఏడాదిలో స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. కృత్రిమ మేధతో ఆశించిన మేర ఆర్థిక ఫలాలు అందకపోతే ఆస్తుల విలువ తరిగి ఆర్థికరంగంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. భౌగోళిక అనిశ్చితుల కారణం గా పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత నెమ్మదించవచ్చు. ప్రస్తుత పరిస్థితి నిలకడగా ఉన్నా రాబోయే రోజుల్లో ప్రతికూలతలు పెరిగి పరిస్థితి వికటించే అవకాశంఉందని కూడా ఆర్థిక సర్వే అంచనా వేసింది.

# భక్తజన సంద్రంగా మేడారం

### లక్షలాదిగా తరలివస్తున్న జనం

**ములుగు - నీలగిరివార్త:** ఆసియాలోనే అతి పెద్ద జాతరైన మేడారంలో వరుసగా కీలక ఘట్టాలు చోటు చేసుకుంటున్నాయి. సారలమ్మ బుధవారం గద్దెపైకి చేరుకోగా.. సమ్మక్క గద్దెనెక్కనున్నారు. ఇందుకోసం చిలకలగుట్ట నుంచి సమ్మక్క గద్దెపైకి రానున్నారు. ఈ నేపథ్యంలో భక్తజనం పులకించనుంది. సమ్మక్క రాకతో ఈ జాతర పరిపూర్ణం కానుంది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకోనున్నారు. మరోవైపు ఇప్పటికే ఈ జాతర సందర్భంగా మేడారం భక్తులతో కిక్కిరిసిపోయింది. నేపథ్యంలో మేడారంలో భారీగా పోలీసులు మోహరించారు. ఇక రాష్ట్ర రెవెన్యు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జాతర ఏర్పాట్లను స్వయంగా బైక్ నడుపుతూ పరిశీలించారు. జనవరి 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే ఈ జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది మేడారం తరలిరానున్నారు. వనదేవత సమ్మక్క..గురువారం గ్దదెపైకి రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శుక్రవారం
30.01.2026

# విద్యార్థులను పరామర్శించిన ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి బాధ్యులు

**నిలగిరి వార్త నారాయణఖేడ్, జనవరి 29:**

నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అనంతరం ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైన విద్యార్థులను గురువారం నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓం ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖైసర్ పరామర్శించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సిపిఐ అభ్యర్థిని బలపరచండి

- నారాయణఖేడ్ మున్సిపల్ లో ఒకటో వార్డ్ అభ్యర్థిగా బస్వపురం లక్ష్మి విట్టల్ గారిని ఆదరించండి
- మున్సిపల్ సమస్యల పైన నిరంతరం శ్రమిస్తాం సిపిఐ జిల్లా నాయకులు చిరంజీవి

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 29:**

నారాయణఖేడ్ మున్సిపల్ ఒకటో వార్డు నుండి పోటీ చేస్తున్న అభ్యర్థికి ఒకటో వార్డు ఓటర్స్ మహాసేనులు అభ్యర్థికి ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేస్తున్నాం 100 సంవత్సరాలుగా ఎర్రజెండా పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న తరుణంలో ఈరోజు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న బసవపురం లక్ష్మీ విటల్ గారికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి విట్టల్ గారు తాను పనిచేసుకుంటూ ఇతరులకు ఉపాధి కల్పిస్తున్న వ్యక్తి అన్నారు ఈరోజు ఎర్రజెండా పార్టీ అవకాశం తో మున్సిపల్ లో పోటీ చేయడానికి సిద్ధపడ్డారు కావున వార్డు సభ్యులందరూ వార్డు ఓటర్లందరూ వారికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అశోక్ సతీష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# వార్డు ప్రజలకు అండగా ఉంటాం ఆశీర్వదించి గెలిపించండి

- 45 వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి గండూరి పావని కృపాకర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వార్డు ప్రజలకు అండగా ఉంటాం ఆశీర్వదించి గెలిపించాలని 45 వార్డు బిఆర్ ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి గండూరి పావని కృపాకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రెండో రోజు గురువారం నామినేషన్ దాఖలు చేసి మీడియా సమావేశంలో మాట్లాడారు. వార్డు ప్రజలకు ఏ ఆపద వచ్చినా 365 రోజులు వార్డు ప్రజల సమస్యలే ధ్యేయంగా అహర్నిశలు పాటుపడుతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి హయాంలో సూర్యాపేట పట్టణంతో పాటు తమ వార్డు ఎంతో అభివృద్ధి చెందిందని మూడో పర్యాయం హ్యాట్రిక్ గా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజల్ని కోరారు. గత రెండు పర్యాయాలు వార్డు ప్రజలు తమను ఆదరించి గెలిపించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ పర్యాయం కూడా మీ అమూల్యమైన ఓట్లతో వార్డును అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి కోసమే కేసీఆర్ కు సిట్ నోటీసులు

- కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే బుద్ధి చెబుతాం మంచర్ల శ్రీనివాస్ హెచ్చరిక

**శంషాబాద్. జనవరి 29. నీలగిరి వార్త**

బి.ఆర్.ఎస్ పార్టీకి ప్రజల్లో రోజు రోజుకీ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజల్లో మరింత బలపడుతుండటం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీర్ణించుకోవడం లేదన్నారు. అందుకే కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులను సిట్ విచారణ పేరుతో రాజకీయంగా వేధించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.ఫోన్ ట్యాపింగ్ విషయంలో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం ఉండదని, పార్లమెంట్ లో దేశ మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ స్పష్టంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఎటువంటి ఫిర్యాదు లేకుండా, ఆధారాలు లేకుండా నోటీసులు జారీ చేయడం రాజకీయ వేధింపులకే నిదర్శనం అన్నారు.

# బిజెపిలోకి భారీ చేరికలు

- జిల్లా అధ్యక్షులు గోపి నాయకులు ప్రతాపరామకృష్ణ
- పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిజెపిలోకి భారీ చేరికలు టిఆర్ఎస్ మరో షాక్ టిఆర్ఎస్ నుంచి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బిజెపి తీర్థం పుచ్చుకున్న అనూష డాక్టర్ నరేష్ వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు గోపి ప్రతాపరామకృష్ణ వారి వెంట 9వ వార్డు సభ్యులు ఎస్సీ మోర్చా బిజెపి అధ్యక్షులు సంటి మహేష్ ఎస్సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి ఉపధ్యక్షులు బండ మల్లేశం జిల్లా ఎన్నికల ఇన్చార్జి లింగంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అనూష డాక్టర్ నరేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో బండి సంజయ్ అభివృద్ధి చూసి పార్టీలో జాయిన్ అవ్వడం జరిగిందని అన్నారు 9 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నాము మమ్మల్ని దీవించాలని కోరారు బీజేపీ లో చేరిన నాంపల్లి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లపు లక్ష్మణ్ మున్సిపల్ ఎన్నికలవేళ బిఆర్ఎస్ పార్టీకి భారీ శాఖ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లపు లక్ష్మణ్ పట్టం శ్రీధర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ తీర్థపుచ్చుకోవడం జరిగింది కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు రేడ్డబోయిన గోపి వారి వెంట 6వ వార్డ్ నాశీపెల్లి బిజెపి నాయకులు వానిక సంపత్ మెరుగు లక్ష్మణ్ బోల్గాం గంగరాజు చిలివేరి బాబు జడల నరసయ్య ఉన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు బశిడ మల్లేశం జిల్లా ఎన్నికల ఇన్చార్జి లింగంపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.





# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

- నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు.- జిల్లాలో ఎన్నికల నియమావళి (వీజజ) పకడ్బందీగా అమలు.- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, మనోభావాలు కించపరిచే పోస్టులపై కఠిన చర్యలు.
- శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు.
- జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సందర్శించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, బారికేడ్లు మరియు పోలీస్ బందోబస్తును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మంది రావడం, నినాదాలు చేయడం లేదా ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేయడం, ఇతరుల మనోభావాలను కించపరిచేలా పోస్టులు పెట్టడం లేదా మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా కార్యాలయములో ప్రత్యేక బృందం ప్రతి పోస్టును నిశితంగా గమనిస్తుందని తెలియజేశారు.జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఎస్పీ పునరుద్ఘాటించారు. శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై ఉపేక్షించే ప్రసక్తే లేదని, ప్రజలు లేదా అభ్యర్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.
ఈ నామినేషన్ కేంద్రాల పరిశీలన కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్హెచ్ఓ శ్రీహరి, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది, కామారెడ్డి పట్టణ ఎస్ హెచ్ ఓ నరహరి మరియు సిబ్బంది మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

- సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి అని సాధారణ పరిశీలకులు డి.ప్రశాంత్ రెడ్డి కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని,ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు. మొదటి నామినేషన్ కేంద్రం రెవెన్యూ సెక్షన్‌లో ఏర్పాటు చేయగా,అక్కడ 1 నుండి 15 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెండవ నామినేషన్ కేంద్రం కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేయగా,అక్కడ 16 నుండి 45 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మూడవ నామినేషన్ కేంద్రాన్ని అకౌంట్స్ సెక్షన్‌లో ఏర్పాటు చేసి,అక్కడ 46 నుండి 49 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్ని నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరాలు,డిజిటల్ వాచ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పరిశీలకులు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులు చెల్లించవలసిన డిపాజిట్ మున్సిపల్ వార్డు సభ్యుడు ఎస్సీ ఎస్టీ బీసి అభ్యర్థులు 1,250, ఇతరులు 2, 500. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్,ఆర్డీఓ వీణ,తహసిల్దార్ జనార్ధన్,సంబంధిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎల్లారెడ్డి మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర,ఎల్లారెడ్డి మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, అభ్యర్థులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా నామినేషన్ ప్రక్రియ నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ గారు ఎల్లారెడ్డి డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి, రాబోయే మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు, ఎల్లారెడ్డి పట్టణంలో శాంతిభద్రతల నిర్వహణ, బందోబస్తు చర్యలు తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ యస్. శ్రీనివాసరావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, ఎల్లారెడ్డి ఎస్‌హెచ్‌ఓ మహేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# యలమంచి ఉదయ్ కిరణ్ పై స్ఫూర్తిదాయక గీతాల ఘన ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఉదయించే సూర్యుడు మన ఉదయ్ కిరణ్ అన్న రాడ రేవంత్ అన్న, జగదీశ్ అన్న అండగా ఉండేరా" మరియు "నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపం మన అన్న ఉదయ్ కిరణ్" అనే స్ఫూర్తిదాయక గీతాలను ప్రజాసేవకు అంకితమైన యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ గారిపై రూపొందించగా, వాటిని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ ఘనంగా ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ యువ నాయకుడు, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు అయిన యలమంచి ఉదయ్ కిరణ్ గారి సేవా నిబద్ధత, నాయకత్వ ప్రతిభ, ప్రజల పట్ల అంకితభావాన్ని ప్రతిబింబించేలా ఈ గీతాలు రూపొందించబడ్డాయి. ఈ పాటలను టీమ్ యలమంచి ఉదయ్ కిరణ్ మరియు గోకినేపల్లి రమేష్ జన్మదిన సందర్భంగా ప్రేమతో అంకితం చేశారు. హన్మకొండకు చెందిన ప్రముఖ రచయిత శ్రీకాంత్ రచించిన ఈ గీతాలు యువతలో చైతన్యం నింపేలా, నాయకత్వ విలువలను ప్రతిఫలించేలా రూపుదిద్దుకున్నాయి. యలమంచి ఉదయ్ కిరణ్ విశేష సేవా కార్యక్రమాలు సమాజంలోని అన్ని వర్గాల శ్రేయస్సే లక్ష్యంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాలు అనాథాశ్రమాలకు అన్నదానం, ఫలాల పంపిణీ, వికలాంగులకు సహాయక పరికరాల అందజేత, ఉచిత మెడికల్ క్యాంపులు, కంటి పరీక్షలు, మందుల పంపిణీ, జి హెచ్ ఎం సి కార్మికులకు అన్నదాన కార్యక్రమాలు, మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం, యువత కోసం స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, పోటీలు నిర్వహణ, పేద విద్యార్థులకు ఫీజు సహాయం, గ్రేస్ ఆర్ఫనేజ్‌కు అన్నదానం వంటి అనేక కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందాయి. రాజకీయ రంగంలో చురుకైన ప్రజాసేవ కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నారు. గణతంత్ర వేడుకలు, రైతు రుణమాఫీ వార్షికోత్సవాలు, సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు, కార్యకర్తల సన్మానాలు, రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలపై చర్యలు, దేవాలయ కార్యక్రమాలు, వినాయక మండపాల సందర్శనలు, అన్నదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు.



**ముఖ్య అతిథుల ప్రశంసలు..**

పాటల ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు యలమంచి ఉదయ్ కిరణ్ గారు యువతకు ఆదర్శప్రాయ నాయకుడని, ప్రజాసేవనే జీవిత లక్ష్యంగా ముందుకు సాగుతున్న వ్యక్తిత్వమున్న నాయకుడిగా ప్రశంసించారు. ఆయన నాయకత్వం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఎకనమికల్ వికర్ సెక్షన్ వైస్ ప్రెసిడెంట్ , శేరిలింగంపల్లి ప్రెసిడెంట్ వినోద్ రావు ,జి వి రెడ్డి,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,టీమ్ యలమంచితో పాటు రాచమల్ల భాస్కర్ గౌడ్,బండి రామకృష్ణ గౌడ్, కుమార్ యాదవ్, రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్,కామినేని శ్రీనివాసు, రత్నాచారి,సతీష్,నాగ సాయి,బొబ్బా సాయి తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు మండవ మంగమ్మ గారి అకాల మరణం బాధాకరం

- ఎమ్మార్పీఎస్ జిల్లా,మండల నాయకులు
- కీర్తిశేషులు,మండవ మంగమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు & కుటుంబసభ్యులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 29**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు మండవ చంద్రయ్య, తల్లి గారైన కీర్తిశేషులు మండవ మంగమ్మ, ఇటీవల కాలంలో మరణించారు, వారి దశదినకర్మకు, గురువారం ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,ఎం.ఎస్.పి.జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మెస్ పి మునగాలమండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను, పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,ఘనంగా నివాళులర్పించారు, ఈకార్యక్రమంలో మండవ మంగమ్మ గారి కుమారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండవ చంద్రయ్య, మండవ పెద్ద సైదులు, మండవ చిన్న సైదులు, మండవ వెంకటేశ్వర్లు, మండవ లక్ష్మీనారాయణ, నాయకులు మందపల్లి రామారావు, అమరగాని రమేష్, కుటుంబసభ్యులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



# 33 వ వార్డు, 46వ వార్డు కౌన్సిలర్ లుగా పోటీ చేస్తున్న డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, వూర గాయత్రి దంపతులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక 33 వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్ గా నామినేషన్ దాఖలు చేసినట్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. 46 వ వార్డు లో తన భార్య అడ్వకేట్ వూర గాయత్రి పోటీ చేస్తున్నట్లు చెప్పారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ వూర గాయత్రి రామ్మూర్తి యాదవ్ దంపతులు కౌన్సిలర్ లు గా నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మమ్మల్ని కౌన్సిలర్ లుగా గెలిపిస్తే రెండు వార్డుల ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందజేస్తానని, అంతేకాకుండా మహిళలకు గర్భసంచి కాన్సర్ రాకుండా ఉచితంగా వ్యాక్సిన్ చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యము కల్పిస్తున్నట్లు చెప్పారు. కొత్తగా రేషన్ కార్డుల పంపిణీ , పేదలందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీని తరపున పోటి చేస్తున్న మమ్మల్ని ఆదరించాలని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు పక్కా

- నామినేషన్ వేసిన సురేష్ నాయక్

**తాండూరు,జనవరి 29 నీలగిరి వార్త:**

తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు పక్కా అని సురేష్నాయక్ ధీమా వ్యకం చేశారు. గురువారం తాండూరు పట్టణంలోని 13వ వార్డు నుండి బిఆరెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో గులాబీ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బోయినపల్లి వినోద్ రావుకు శ్రీ సాయి కృప వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఓసి జేఏసీ ఈడబ్ల్యుసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియమితులైన సందర్భంగా గురువారం మదీనాగూడ లోని ఆయన నివాసంలో శ్రీ సాయి కృప వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృప వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాగేశ్వరరావు, సురేష్ బాబు, రవి చందర్, బలవంత రెడ్డి, సంజీవరావు, అజయ్, కృష్ణారెడ్డి, కాంతారావు, రాము, సత్యనారాయణ, కాంతి రాజు, లక్ష్మీనారాయణ, సాదిక్, బినయ్ కొల్లి, మురళీకృష్ణ, రమేష్ దండే పలువురు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో బిజేపీ గెలుపు ఖాయం

- నామినేషన్ వేసిన సాహు శ్రీలత లక్ష్మి కాంత్

**తాండూరు,జనవరి 29 నీలగిరి వార్త:**

తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో బిజేపీ గెలుపు ఖాయం అని సాహు శ్రీలత లక్ష్మి కాంత్ ధీమా వ్యకం చేశారు. గురువారం తాండూరు పట్టణంలోని 24వ వార్డు నుండి బిజేపీ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. గత ఐదేళ్లలో వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని అన్నారు. మరో సారి వార్డు ప్రజలు బీజేపీ ని గెలుపిస్తే మరింత అభివృద్ధి చేయించి చూపిస్తామని అన్నారు.




# నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి







- షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ
- షాద్ నగర్ లో విస్తృత కార్డన్ సెర్చ్ ఆపరేషన్ విజయవంతం
- పత్రాలు లేని 61 ద్విచక్ర వాహనాలు సీజ్..
- పలు కేసులు నమోదు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**షాద్ నగర్ 29/01/2026**

ప్రజలు నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసు శాఖ సహకారం ఎల్లవేళలా ఉంటుందని షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి) లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఈశ్వర్ కాలనీ ప్రాంతంలో ఏసీపీ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పట్టణ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ సారథ్యంలో పోలీసులు పెద్ద ఎత్తున నాకబందీ, కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ముందస్తు చర్యగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ఏర్పాటు చేశామని, ప్రజల్లో శాంతి భద్రత బావం పెంపొందించడంతో పాటు ప్రజల్లో ఏలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఉండే విధంగా చూస్తున్నామని తెలిపారు. ముందస్తు శాంతిభద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ఈ ఆపరేషన్ లో సరైన పత్రాలు లేని 61 బైకులను సీజ్ చేయడం జరిగిందని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎసిపి పేర్కొన్నారు. మరో 2 ఎక్సయిజ్ కేసులు, ఒక గుట్కా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని అనుమానాస్పద స్థితిలో ఉన్న వ్యక్తులు గాని తారసపడినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిం చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. తనిఖీల్లో వంద మంది సిబ్బంది పాల్గొన్నారు..

# సభలు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి

- డిఎస్పీ నర్సింగ్ యాదయ్య

**తాండూరు,జనవరి 29 నీలగిరి వార్త:**



డిఎస్పీ నర్సింగ్ యాదయ్య

ఎన్నికల సమయంలో సభలు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి అని తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఎన్నికల నియమావలి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్) ప్రకారం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు పబ్లిక్ మీటింగ్ లు, ఊరేగింపులు , ర్యాలీలు మరియు లౌడ్ స్పీకర్ సంబంధించిన అనుమతుల కోసం 48 గంటలకు ముందుగా స్థానిక డిఎస్పీ కి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే అభ్యర్థులు వారి ఎన్నికల ప్రచార వాహనాలకు సంబంధించి అనుమతి కోసం మున్సిపల్ కమిషనర్ కి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎవరైనా అభ్యర్థులు డిఎస్పీ ,మున్సిపల్ కమిషనర్ అనుమతి తీసుకొనిఎడల చట్టరిత్య చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు.

# మంజీర కళాశాలలో వైభవంగా ఫుడ్ ఫెస్టివల్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మంజీర డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్‌ను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, దాదాపు 200 మంది విద్యార్థులు 350 కు పైగా వివిధ రకాల ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్యాభ్యాసంలోనే కాకుండా, పౌష్టికాహార తయారీలోనూ ప్రతిభ చూపడం ఎంతో ఆనందకరమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, డైరెక్టర్ సురేష్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్స్ జావిద్, రవి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిఆర్ఎస్ భారీ ర్యాలీ

**తాండూరు, జనవరి 29 నీలగిరి వార్త:**



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చెప్పట్టానున్నారు. పట్టణంలో ని సాయిపూర్ 10 వార్డు అభ్యర్థి పట్లోళ్ల నర్సిములు ఉదయం 10గంటలకు తాత గుడి నుండి ర్యాలీ ప్రారంబిస్తారు. అక్కడి నుండి ఈరనా గమ్మ గుడి, ఎక్సైజ్ ఆఫీస్, యాదిరెడ్డి చౌక్, ఇందిరా చౌక్ మీదుగా మున్సిపల్ కార్యాలయంకు చేరుకుంటుందని బిఆర్ఎస్ అభ్యర్థి పట్లోళ్ల నర్సిములు తెలిపారు. పార్టీ పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# తాండూరులో కాంగ్రెస్ పార్టీ కి షాక్

- బిఆర్ఎస్ పార్టీలో మాజీ కౌన్సిలర్ ,కార్యకర్తలు

**తాండూరు,జనవరి 29 నీలగిరి వార్త :**

తాండూరులో కాంగ్రెస్ పార్టీ కి షాక్... మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో మాజీ కౌన్సిలర్ ,కార్యకర్తలు చేరారు. పట్టణంలోని 3 వ వార్డు మాజీ కౌన్సిలర్ భీమ్ సింగ్, పలువురు యూవకులు గులాబీ కండువా కప్పి పార్టీలోకి బిఆర్ఎస్ పార్టీలోకి పైలెట్ రోహిత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల నర్సిములు, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**తాండూరు,జనవరి 29 నీలగిరి వార్త:**

తాండూర్ మున్సిపల్ ఎన్నికల నేపధ్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. గురువారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డ్ నెంబర్ 13,17 నుండి బీఆర్ఎస్, బీజేపీ పార్టీకి చెందిన దాదాపు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అమీర్ అబ్దుల్లా, హరి గౌడ్, అభిబ్ లాల, తదితరులు పాల్గొన్నారు.



# తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురావేస్తాశీ

- నామినేషన్ వేసిన మున్సిపల్ మాజీ వైస్ ఛైర్పర్సన్ దీపా నర్సిములు

**తాండూరు,జనవరి 29 నీలగిరి వార్త:**

తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురావేస్తాశీ అని మున్సిపల్ మాజీ వైస్ ఛైర్పర్సన్ దీపా నర్సిములు ధీమా వ్యకం చేశారు. గురువారం తాండూరు పట్టణంలోని 9వ వార్డు సాయిపూర్ నుండి బిఅరెస్ పార్టీ అభ్యర్థిగా దీప నర్సింహులు, పట్లోళ్ల సావిత్రమ్మ, ఎన్నికల ఇంచార్జి శ్రీశైలం రెడ్డితో కలిసి మొదటిసెట్ నామినేషన్ దాఖలు చేశారు. వరుసగా మూడుసార్లు ఒకే వార్డులో నుండి ప్రాతినిధ్యం వహిస్తూ ముడుమార్లు హ్యాట్రిక్ విజయలు సాధించి మళ్ళీ నాలుగవ సారి కూడా అదే వార్డ్ నుండి బరిలో నిలిచిన పట్లోళ్ల నర్సింలు కుటుంభం.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో గులాబీ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. పట్టణంలో అధిక స్థానాలు గెలుపొంది చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.




# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి . కెసిఆర్ కు సిట్ నోటీసులివ్వడాన్ని తీవ్రంగా ఖండించిన

- నవాబ్ పేట మండల బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఘనపురం శాంతి కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**



తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి ప్రజలంతా గర్వించేలా చేసిన నాయకుడిని అగౌరపరిచి ఇబ్బంది పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని గణపురం శాంతి కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలన చేతకాక కక్ష సాధింపులతో కాలాన్ని గడుపుతున్నారని, ఇలాంటి నోటీసులతో కెసిఆర్ గారిని ఏమీ చెయ్యలేరని , ఇంతకంటే పెద్ద పెద్ద నాయకు లతోనే కొట్లాడి నిలిచి గెలిచి తెలంగాణను గెలిపించిన ధీరుడు కెసిఆర్ గారు, ప్రజలంతా కెసిఆర్ గారి వెంటే ఉన్నారని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కుట్ర రాజకీయాలని దేశమంతా తెలియజేసేలా ప్రత్యేక నిరసన కార్యక్రమాలు చేపడతామని గణపురం శాంతి కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**తాండూరు,జనవరి 29 నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.గురు వారం తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు.1 నుండి 36 వార్డులు 12 కౌంటర్లు, 12 మంది ఆర్ ఓ లు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్లు దాఖ లు చేసే విషయం లో అభ్యర్థు లకు అవసరమైన సహకారం అందించాలని, ఏమైనా సందేహాలు ఉంటే సొంత నిర్ణయం తీసుకోకుండా పై అధికారులను సంప్రదించాలని సిబంది కి సూచించారు.నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్ తో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.అనంతరం మీడియా తోమాట్లాడుతూ జిల్లా లో మొత్తం 100 వార్డ్స్, 261 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం తో పాటు 54 సమస్యా త్మ క లొకేషన్ లు గుర్తించి పూర్తి స్థాయి లో పోలీస్ బందోబస్తూ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్ ఓ లు, ఓ ఆర్ ఓ లు 20% అదనంగా సిబ్బంది ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల నియమావళి పక్కాగా అమలయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, సి ఐ, సంతోష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లా మున్సిపల్ ఎన్నికలపై పోలీసుల ప్రత్యేక దృష్టి

- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐ.పి.ఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ప్రజలు అందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐ.పి.ఎస్ సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రతి పౌరుడు చట్టానికి లోబడి వ్యవహరించాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు. అక్రమంగా మద్యం విక్రయం పంపిణీని కి అనుమతి లేదు అని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో అధికారుల లిఖితపూర్వక అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు, సమా వేశాలు నిర్వహించరాదని, మైక్ సెట్లు లేదా శబ్ద కాలుష్యం కలిగించే పరికరాలు వినియోగించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. రూ.50,000/- కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే సందేశాలు, ద్వేష పూరిత వ్యాఖ్యలు ప్రచారం చేస్తే సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అధికారులకు ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలు, గతంలో గొడవలు చోటుచేసుకున్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిం చాలని సూచించారు.ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్నవారు, గతంలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను ముందుగానే గుర్తించి, తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# అధిక దిగుబడితోపాటు లాభసాటి పంటలను పండించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అధిక సాంద్రత పంటల సాగు, నానో యూరియా, డిఏపి వాడకం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు అధిక లాభాలు వచ్చే విధంగా పంటల సాగుకు ప్రోత్సహించాలన్నారు. పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలుకువలను రైతులకు తెలియజేయాలన్నారు.సన్న రకం వరిని సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, అదేవిధంగా సన్న రకం పండించిన రైతులకు క్వింటాల్ కు 500 రూపాయలు ప్రభుత్వం అందజేస్తున్న విషయాన్ని తెలియజేస్తూ వారిలో అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు.ఎలాంటి వరిని పండిస్తే అధిక లాభాలు వస్తాయో అనే విషయాన్ని కూడా రైతులకు సూచించాలని ఆమె తెలిపారు. రైతులు శాస్త్రవేత్తలు సూచించిన విధంగా పంటలు సాగు చేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం మాట్లాడుతూ.. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులు రూపొందించిన వివిధ రకాల పంటలు సాగు చేసే విధంగా శాఖ పరంగా దృష్టి సారిస్తామన్నారు.రైతులకు వివిధ కంపెనీల వల్ల నాణ్యమైన విత్తనాలను అందించకపోవడం వల్ల రైతులు మోసపోతున్నారని, రైతులకు ముందస్తుగానే అన్యాయం జరగకుండా సూచనలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఆలస్యంగా నాట్లు వేయడం వల్ల దిగుబడి తక్కువగా వస్తుందని, రైతులందరూ సమయానుకూలంగా నాట్లు వేసే విధంగా రైతులకు సూచించాలన్నారు. సన్న రకాల వరిని పండించడంతోపాటు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన అధికారులు ఆయన సూచించారు.ఈ సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు రాజేశ్వర్ రెడ్డి, రాజా మధు శేఖర్, ఏడిఏలు సందీప్, శంకర్ రాథోడ్, లక్ష్మీ కుమారి, వెంకటేశం, కొమరయ్య, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు విస్తరణ అధికారులు పాల్గొన్నారు.




# ఇంటికి ప్రచారం నిర్వహించిన 10 వార్డ్ కౌన్సిలర్

- అభ్యర్థి అర్ధ సుధాకర్ రెడ్డి..
- వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 10 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అర్ధ సుధాకర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన అనంతరిపల్లి వార్డులో పర్యటన చేసి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ 10 వార్డు లొ నన్ను అందరూ ఆశీర్వదించాలన్ని ఆయన అన్నారు. మీ యొక్క సమస్యలను పరిష్కారం చేస్తానని నా దృష్టి వచ్చిన సమస్యను పరిష్కారం చేసే దిశ ఉంటానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో మాట్లాడి మీ యొక్క సమస్య లను పరిష్కారం చేస్తా అన్ని తెలిపారు . వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి వెంట రెడ్యానాయక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.



# “అక్రమ ఇసుక రవాణాపై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు

- 4 ట్రాక్టర్ల సీజ్. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశానుసారం బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతట్టి గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అందిన ముందస్తు సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు (4) ట్రాక్టర్లను అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిబంధనలు అతిక్రమించి ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్న సదరు ట్రాక్టర్లను వెంటనే సీజ్ చేసి, బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు డ్రైవర్లతో పాటు, ట్రాక్టర్ల యజమానులపై కూడా పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతులు లేకుండా ఇసుకను తరలించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలియజేయడం జరిగింది.



# ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన హనుమంతు సాయి చంద్ర గౌడ్





- తాతయ్య డ్రైవర్ చంద్రన్న (విగ్రహానికి) కాళ్లు మొక్కి ఆశీర్వాదాన్ని తీసుకున్న సాయి చంద్ర గౌడ్
- అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన సాయి చంద్ర
- వార్డు ప్రజలతో కలిసి నామినేషన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని హనుమంతు కుటుంబం నుండి మరొక ఆణిముత్యం రాజకీయరంగ ప్రవేశం చేయబోతుంది... తాత యొక్క ఆశయాలను తండ్రి మార్గ దర్శకంలో ఏడవ వార్డు ప్రజలకు చేరువవు తున్నారు.. ...2026 ఫిబ్రవరి 11న జరగబోతున్న మున్సిపల్ ఎన్నికల్లో యువకుడు న్యాయవాది హనుమంతు సాయి చంద్ర మొట్ట మొదటి సారిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ లో జరుగు తున్న ఎన్నికల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్వోకు నామినేషన్ పత్రాలను అందించాడు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పిలిస్తే పలికే నాయకుడు పేదల పెన్నిధి తాత యొక్క ఆశయాలను అణు వణువునా నింపుకున్న యువ నాయకుడు హనుమంతు సాయి చంద్ర గౌడ్ తనను ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వార్డులోని ప్రజలందరినీ కూడా పెద్దవారిని పెదనాన్న బాబాయి అంటూ అక్క చిన్నమ్మ పెద్దమ్మ బావ తమ్ముళ్లు అంటూ తనదైన తరహాలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. తన గెలుపుతో పలుమార్పులకు చోటు కలిగే అవకాశం ఉందని, తన తాత ని గుండెల్లో పెట్టుకున్న ప్రజానీకానికి రెండు చేతులతో మోకరిల్లి నమస్కారం పెడుతున్నాడు. వార్డు ప్రజలు తనను అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

# 20 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పున్న శైలజ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణం లోని మున్సిపాలిటీ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పున్న శైలజ గురువారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఆర్ఓకు అందించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తనను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు. తన వార్డు ప్రజలు అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆమె వెంట పున్న వెంకటేశ్వర్లు మాకం సువర్ణ లు ఉన్నారు.



# ఐదో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జక్కుల రాజేశ్వరి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఐదో వార్డు కౌన్సిలర్ గా జక్కుల రాజేశ్వరి జక్కుల శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ తరఫున దేవరకొండ పట్టణం 5వ వార్డు కౌన్సిలర్‌గా గురువారం ఎలక్షన్ అధికారికి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. నామినేషన్‌కు ముందు తెలంగాణ తల్లి విగ్రహానికి భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారని తెలిపారు. 5 ,వ వార్డు ప్రజల సమస్యలను దగ్గరుండి తెలుసుకొని, అభివృద్ధిసంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ సేవ చేయాలనే సంకల్పంతో ఈ నామినేషన్ దాఖలు చేశానని వార్డు ప్రజల ఆశీర్వదించి విజయం చేకూర్చాలని పేర్కొన్నారు .




# 7, వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నేతాళ్ల యాదయ్య యాదవ్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణం లోని మున్సిపాలిటీ 7 వ ,వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నేతల యాదయ్య గురువారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఆర్ఓకు అందించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తనను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. తన వార్డు ప్రజలు అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.లు ఉన్నారు. ఆయన వెంట మాజీ వార్డు కౌన్సిలర్ నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్, నేతాళ్ల నరసింహ యాదవ్ , బచ్చనమోని వెంకటయ్య యాదవ్, శవ్వ వెంకటయ్య యాదవ్, నేతాళ్ల వెంకన్న యాదవ్, బూరం వంశీ, శవ్వ మల్లేష్, నేతాళ్ళ వెంకన్న, నేతాళ్ల చంద్రమౌళి, తగుళ్ల రాములు, బూరం మహేష్, బత్తుల లింగం లు ఉన్నారు.



# చంద్రన్న ఫౌండేషన్ , పిపిఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా టెన్త్ విద్యార్థులకు బిట్ బ్యాంక్ లు అందజేత

- ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు చంద్రన్న గోల్డ్ మెడల్ ప్రతిభా పురస్కారం అందజేస్తుంది

**మాడ్గుల్ నీలగిరి వార్త**

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు దాతల యొక్క సహాయ సహకారాలను అందిపుచ్చుకొని తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని మాడ్గుల్ సిఐ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని ఇర్వేన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు చంద్రన్న పౌండేషన్, పి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు బిట్ బ్యాంక్ బుక్ లెట్ లను గురువారం పాఠశాలలో అందించారు. ఈ సందర్భంగా మాడ్గుల్ సిఐ వేణుగోపాల్, ఇర్వేన్ ఎస్సై హనుమంతు రాఘవేందర్ గౌడ్, పి ఆర్ ఆర్ చైర్మన్ పాండురంగారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని బిట్ బ్యాంక్ ద్వారా పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో రమణారెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీలో ఎన్నికలకు సంబంధించి నామినేషన్ కేంద్రాలను దేవర కొండ ఆర్డిఓ రమణారెడ్డి గురువారం తనిఖీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో కౌంటింగ్ సెంటర్, భద్రత రూమ్, హెల్ప్ సహాయ విభాగం , ఏర్పాట్లపై ఆర్డీవో రమణారెడ్డి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తో అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు పాటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలా ంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, డి.ఎస్.పి శ్రీనివాసరావు, కమిషనర్ పూర్ణచందర్, ఆర్వోలు బత్తుల సాయిలు ఉన్నారు.




# నిజాయితీ గల ఉద్యోగికి నిత్యాదరణ

- ఉత్తమ ఆర్డీవో సూర్యనారాయణకు ఘన సన్మానం...
- విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 29**

మునగాల:విధినిర్వహణలో నిబద్ధతతో పనిచేసే అధికారులకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా 'ఉత్తమ ఆర్డీవో' అవార్డు అందుకున్న సూర్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, సూర్యనారాయణ వంటి నిజాయితీ గల అధికారులు వ్యవస్థకు గర్వకారణమని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి అవార్డు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వారు మరిన్ని ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘు వర ప్రసాద్ ,ఆర్థిక కార్యదర్శి వీరబాబు, సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు గడ్డం నర్సయ్య ,పొట్టా జగన్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# విమర్శలు మాని అభివృద్ధికి సహకరించండి"

- "మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆరోపణలపై ధ్వజమెత్తిన"
- "ఉత్తం పద్మావతి పాలనలో జనం స్వేచ్ఛగా ఎవరి పనులు వారు చేసుకుంటున్నారు"
- "మునగాల మండలకాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 29**

మునగాల: మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పత్రిక సమావేశంలో, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈమధ్య కాలంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మాట్లాడిన, మాటలను ఖండిస్తూ, కర్ల రాజేష్ మృతికి నైతికంగా కారకులు బొల్లం మల్లయ్య యాదవ్, నే, అని విమర్శించారు. వారి హయంలోనే సీఎంఆర్ఎఫ్. చెక్కుల అవినీతి జరిగిందని, గుర్తు చేశారు.అవినీతికి కేరాఫ్ గా పని చేసింది మీరే.....దొంగే దొంగ అన్న చందంగా ఉంది మీ వ్యవహారం....మీ అవినీతి నీ తట్టు కో లేకే పద్మావతి ఉత్తమ్ ను గెలిపించారు..ల్యాండ్... సాండ్... లిక్కర్ వ్యాపారాల్లో అవినీతి మీది...ఉత్తం, పద్మావతి లను విమర్శించే అర్హత నీకు లేదు..... ఉత్తం పద్మావతి, పాలనలో జనం స్వేచ్ఛగా ఎవరి పనులు వారు చేసుకుంటున్నారు....వేలకోట్ల రూపాయల నిధులు కోదాడ హుజూర్నగర్ నియోజక వర్గాలకు మంజూ రు అవుతుంది నీకు కనిపించడం లేదా.....మొన్ననే నీ చుట్టూ ఉన్నవారు సీఎం సహాయ నిధి నొక్కింది బయటపడలేదా ఉత్తం పద్మావతి లను విమర్శిస్తే సూర్యుని మీద ఉమ్మి వేసినట్లే.విమర్శలు మాని అభివృద్ధికి సహకరించండి మాజీ ఎమ్మెల్యే బొల్లం ఆరోపణల పై ధ్వజమెత్తిన మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు .....నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లేనని నిజాయితీతో పరిపాలన చేస్తున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లను విమర్శించే స్థాయి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు లేదని మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి లపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన నిరాధార అసత్య ఆరోపణలను ఖండిస్తూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉండే ఐదు సంవత్సరాల పాటు నియోజకవర్గంలో ల్యాండు సాండ్ లిక్కర్ దందా లపై కమిషన్లు బహిరంగంగా తీసుకున్నది ఎవరో కోదాడ ప్రజలందరికీ తెలుసు అన్నారు. కోదాడ నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై అభివృద్ధిపై తాము చర్చలకు సిద్ధమేనని టైం ప్లేస్ డిసైడ్ చేసుకోవచ్చని సవాలు విసిరారు. కోదాడ నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఎత్తిపోతల పథకాలకు రోడ్లకు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ వైద్యశాల ఆర్టీసీ బస్టాండ్కు అభివృద్ధి చేస్తున్న విషయం కనిపించడం లేదా అన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక నిరాధారణమైన అసత్య ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు ఇటీవలే మీ చుట్టూ ఉన్నవారు సీఎం సహాయ నిధి కాజేసిన వ్యవహారం బయటపడలేదా అని ఘాటుగా విమర్శించారు. అవినీతి పై మాట్లాడుతున్న మీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందని ఎద్దేవ చేశారు. కోదాడ నియోజకవర్గంలో ప్రజలు ఉత్తం పద్మావతి పాలనలో ఎవరి పనులు వారు చేసుకుంటూ స్వేచ్ఛగా ఉన్నారన్నారు. మీ పాలనతో విసిగిన జనం ఉత్తం పద్మావతిని భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. విమర్శలు మాని జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మునగాల గ్రామశాఖఅధ్యక్షులు కొమ్ము ఈధారావు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాలే సామెలు, మాజీ సర్పంచ్ బీమపంగు శంకర్, మరియు తదితరులు పాల్గొన్నారు.



# 48 వ వార్డు కౌన్సిలర్ గా ప్రజలు ఆశీర్వదించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

48 వ వార్డు కౌన్సిలర్ గా పోటి చేస్తున్న తనకు వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలుగు వెంకన్న అన్నారు. గురువారం నాడు 48 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్దిగా వెలుగు వెంకన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 48 వ వార్డు లో తాను కౌన్సిలర్ గా ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ ఎవరికి ఆపద వచ్చినా తన వంతు సహాయం చేశానని చెప్పారు. కూరగాయల మార్కెట్ లో రైతులు, వ్యాపారులు తమ వ్యాపారాలను ప్రశాంతంగా చేసుకోవడానికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని అన్నారు. వార్డు ప్రజల ఆశీర్వదించి మరొకసారి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



## కోరట్ల గూడెం గ్రామంలో సమ్మక్క సారక్క జాతర

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణలో పేరుగాంచిన అతిపెద్ద జాతర మేడారం సమ్మక్క సారక్క జాతరను ఆదర్శంగా తీసుకొని, అదే సంప్రదాయ పద్ధతుల్లో కోరట్లగూడెం గ్రామంలో జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. జాతర సందర్భంగా అమ్మవార్లను ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించి, విశేష పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి నైవేద్యాలు సమర్పించగా, మరికొందరు భక్తులు నిలువెత్తు బెల్లం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. శివసత్తుల పూనకాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భక్తిగీతాల నడుమ జాతర కోలాహలంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతంగా నిర్వహించారు.



# జాతర కీలక ఘట్టం ఆవిష్కృతం

**- కన్నెపల్లి నుంచి గద్దెపైకి కొలువు తీరిన సారలమ్మ.**

**- కన్నెపల్లి లో మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ప్రత్యేక పూజలు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్కసారలమ్మ మహా జాతరలో అత్యంత కీలక ఘట్టం బుధవారం భక్తి పరవశ్య వాతావరణంలో ఆవిష్కృతమైంది. కోట్లాది భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఘడియ సాయంత్రం ప్రారంభమవగా, కన్నెపల్లి నుంచి గద్దెపైకి శ్రీ సారలమ్మ కొలువు తీరడం జాతరలో తొలి ప్రధాన ఘట్టంగా నిలిచింది. ఈ ఘట్టానికి ముందుగా పూజారులు, జిల్లా యంత్రాంగం కన్నెపల్లి ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమ్మక్క దేవతల పూజారులు సిద్ధబోయిన వారి ఇంటికి చేరి సంప్రదాయ కార్యక్రమాలు చేపట్టగా, కొండాయి గ్రామం నుంచి గోవిందరాజుల దేవతను కన్నెపల్లికి తీసుకువచ్చారు. అనంతరం శ్రీ సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య,పూజారులు కాక వెంకటేశ్వర్లు, కాక కిరణ్ కుమార్, కాక కనకమ్మ, కాక భుజంగరావు, కాక లక్ష్మీబాయి లతో పాటు గోవిందరాజుల పూజారి దుబ్బకట్ల గోవర్ధన్‌లు కలిసి ఆదివాసీ ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు రెండు గంటల పాటు కన్నెపల్లి సారలమ్మ ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సుమారు సాయంత్రం 7, గంటలకు సారలమ్మ అమ్మవారు కన్నెపల్లి నుంచి బయలుదేరారు. జంపన్న వాగు మీదుగా మేడారం గ్రామానికి చేరుకున్న సందర్భంగా పూనకాలతో తన్మయత్వానికి లోనైన భక్తులు, డప్పు వాయిద్యాల నడుమ దారి పొడవునా అమ్మవారికి ఘన స్వాగతం పలికారు. ఈ ఘట్టంతో మేడారం పరిసరాలు భక్తి పరవశ్యంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. రాత్రి 12.30 గంటలకు గద్దెల ప్రాంతానికి చేరుకున్న సారలమ్మ అమ్మవారికి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోవిందరాజులు, పగిడిద్దారాజులతో కలిసి అర్ధరాత్రి గద్దెపైకి అమ్మవారు చేరుకున్నారు. ప్రధాన పూజారి సారయ్య అమ్మవారిని గద్దెలపైకి తీసుకొచ్చి కొలువు తీర్చారు. ఈ ఘట్టానికి ముందు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్‌లు శ్రీ సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కన్నెపల్లి గ్రామస్తులతో కలిసి ఆదివాసీ గిరిజన సంప్రదాయా నృత్యాల్లో పాల్గొని జాతర ఆధ్యాత్మికతను మరింత పెంచారు. దీంతో మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో తొలి కీలక ఘట్టం విజయవంతంగా పూర్తికాగా, కొంగుబంగారు తల్లి శ్రీ సారలమ్మ గద్దెపై కొలువు తీరుతూ భక్తులకు దీవెనలు ఇస్తోంది. ఇక జాతరలోని తదుపరి ఘట్టాల కోసం భక్తజనం ఉత్కంఠతో ఎదురు చూస్తోంది.



## మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పరకాల పట్టణం లోని 9వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు బాసాని దయాకర్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో క్యాతం సమ్మయ్య, అడికిచర్ల పరమేష్, సాంబయ్య, మహేందర్రెడ్డి, హసీమియా, ఐదో వార్డ్ కు చెందిన పంచగిరి శ్యామ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## 'స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్'పై సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు - నమ్మవద్దని సూచన

**- సీనియర్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైసర్ ఆవునూరి కుమారస్వామి.**

**వరంగల్ బ్యూరో నీలాగిరి వార్త**

ఇటీవల సోషల్ మీడియాలో, కొన్ని ఆన్లైన్ పత్రికలలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై కొన్ని అసత్య, ఆధారరహిత ప్రచా రాలు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. ముఖ్యంగా క్లెయిమ్స్ తిరస్కరణలు, సేవల లోపం అంటూ వాస్తవానికి భిన్నమైన సమాచారం వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ కు చెందిన సీనియర్ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైసర్ ఆవునూరి కుమారస్వామి సూచించారు. కంపెనీపై వస్తున్న దుష్ప్రచారాలపై గురువారం మీడియా ముఖంగా వారు మాట్లాడుతూ 'హెల్త్ ఇన్సూరెన్స్' దేశవ్యాప్తంగా కోట్లాది మందికి ఆరోగ్య భద్రతను అందిస్తున్న ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్డీఏఐ) నియమావళి ప్రకారం పని చేస్తున్న స్టార్ హెల్త్ సంస్థ, క్లెయిమ్ సెటిల్మెంట్‌లో పారదర్శకతను పాటిస్తూ, కస్టమర్లకు నిరంతర సేవలు అందిస్తోంది. భారత దేశపు మొట్టమొదటి అతిపెద్ద స్టాండలోన్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ 'స్టార్ హెల్త్' అని, 20సం. లుగా కోట్లాది భారతీయుల నమ్మకాన్ని చూరగొని.. దేశవ్యాప్తంగా 14,000లకు పైగా నెట్వర్క్ హాస్పిటల్స్, 15,500పైగా ఉద్యోగులు, 950 బ్రాంచి ఆఫీసులు, 8లక్షలకు పైగా ఏజెంట్లు కలిగి ఇప్పటి వరకు 62,500కోట్ల రూపాయల క్లెయిమ్స్ సెటిల్ చేసిందని, 1కోటి 50లక్షల క్లెయిమ్స్ సెటిల్ చేసి పాలసీ దారుల నమ్మకాన్ని నిలబెట్టిన సంస్థ అని అన్నారు. ఎప్పటికప్పుడు హెల్త్ ఇండస్ట్రీలో వస్తున్న మార్పులను అన్వయించుకుంటూ పాలసీ దారులకు మెరుగైన సేవలు అందించడంలో స్టార్ హెల్త్ ముందు వరుసలో నిలబడుతుంది. కావున సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారం నిజమే అన్న భావనతో ప్రజలు, కస్టమర్లు మోసపోవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా కంపెనీ అధికారిక వెబ్‌సైట్, కస్టమర్ కేర్ లేదా అధికారిక ఏజెంట్ల ద్వారా స్పష్టత పొందాలని తెలిపారు. కొన్నిరకాల ఆన్లైన్ పత్రికలు, యూట్యూబ్ చానెళ్లు వ్యూస్ కోసం, పెద్ద కంపెనీపై ఆరోపణలు చేస్తే తొందరగా ఫ్రీ పబ్లిసిటీ వస్తుందని నిజానిజాలు తెలుసుకోకుండా, ఒక వైపే చూసి అదే నిజం అనుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇట్టి అసత్య ప్రచారాల వల్ల పాలసీ దారుల్లో అనవసర భయం ఏర్పడుతుందని, ఇది ఇన్సూరెన్స్ లాంటి కీలక రంగంపై తప్పు అభిప్రాయాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. అందుకే వాస్తవాలను తెలుసుకుని, నమ్మదగిన వనరుల నుంచే సమాచారం స్వీకరించాలని అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న సంస్థలపై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని, సోషల్ మీడియా వినియోగంలో వ్యక్తులు కానీ, సంస్థలు కానీ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా తెలిపారు.



# పల్లాను పరామర్శించిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 29:**

సీనియర్ జర్నలిస్ట్, చొప్పకట్ల పాలెం గ్రామ ఉప సర్పంచ్ పల్లా కొండల్ రావుని డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా ప్రతినిధులు గురువారం పరామర్శించారు. ఈనెల 27న కొండల్ రావు తండ్రి పల్లా రామ కోటయ్య (93) గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రతినిధులు, కొండల్ రావుని వారి స్వగ్రామమైన బోనకల్ మండలంలోని చొప్పకట్ల పాలెం వెళ్ళి పరామర్శించారు. రామ కోటయ్య ఆత్మకు శాంతి కలగాలని వెడుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయన మరణానికి దారి తీసిన కారణాలను, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

**కమఠం సత్యవతి పెద్ద కర్మకు హాజరు**

అనంతరం డబ్ల్యూజేఐ ప్రతినిధులు సీనియర్ ఫోటో గ్రాఫర్ కమఠం శ్రీనివాస రావు మాతృమూర్తి కమఠం సత్యవతి పెద్ద కర్మకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యవతి చిత్ర పటానికి పూల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో డబ్ల్యూజేఐ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టెకోల చిన నరసయ్య, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డు పల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## మీడియా సెంటర్ ను ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధు మోహన్, అదనపు కలెక్టర్ విక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ఐడీఓసీ భవనంలోని 21వ గది నంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ మీడియా కేంద్రాన్ని గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్/అదనపు ఎన్నికల అధికారి మధుమోహన్,రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రోజువారీ వివిధ దినపత్రికలు,చానళ్లలో ప్రసారమయ్యే పెయిడ్ న్యూస్‌ను గుర్తించి,వాటిని సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళి ప్రకారం మీడియా పర్యవేక్షణను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారిణి తిరుమల,ఉర్దూ మైనారిటీ అధికారి మహ్మద్ అర్షద్ అలీ,సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## వేములవాడ నాలుగో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా సిపిఐ కడారి రాములు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో భారీ అంచనాల నడుమ 4వ వార్డ్ సిపిఐఅభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన కడారి రాములు ఈ సందర్భంగా మీడియా ముందు కడారి రాములు మాట్లాడుతూ సిపిఐ పార్టీ సిద్ధాంతలకు అనుసారంగా పనిచేస్తుందని ఆశయ సాధన కోసం వార్డ్ ప్రజల మద్దతు తో ఈ సారి గెలుస్తానని ధీమా వ్యక్తం చేసారు కార్యక్రమంలో ప్రజలు మహిళలు 4 వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపు

**దీనికి వ్యతిరేకంగా గ్రామస్థాయి నుండి పోరాటం చేస్తాం**

**ముచ్చింతల గ్రామ కమిటీ అధ్యక్షుడు భానూరి శివశంకర్.**

**శంషాబాద్. జనవరి 29.**

**నీలగిరి వార్త:**

బి.ఆర్.ఎస్ పార్టీకి ప్రజల్లో రోజు రోజుకీ పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బి.ఆర్.ఎస్ ముచ్చింతల గ్రామ కమిటీ అధ్యక్షుడు భానూరి శివశంకర్ ఆరోపించారు. ఫోన్ టాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు సిట్ నోటీసులు జారీ చేయడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తం ఉన్నదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బి.ఆర్.ఎస్ పార్టీ అన్నారు. . అందుకే మున్సిపల్ ఎన్నికల ముందు కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులను సిట్ విచారణ పేరుతో రాజకీయంగా వేధింపులకు గురి చేస్తున్నారని శివశంకర్ ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అవినీతి, కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ సిట్ విచారణ అనే డ్రామా ఆడుతున్నారని అన్నారు. ప్రజలు ఈ రాజకీయ నాటకాలను గమనిస్తున్నారని, తగిన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని భానూరి శివశంకర్ హెచ్చరించారు.



# కాంగ్రెస్‌కు హుజురాబాద్‌లో మరో భారీ దెబ్బ

## - బిఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ సెక్రటరీ మరియు సీనియర్ నేతలు

**హుజురాబాద్ 29 జనవరి నీలగిరి వార్త**

హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా మరో పెద్ద షాక్ తగిలింది. పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బుర్గల సంపత్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన నివాసంలో వారికి పార్టీ కండువాలు కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు. అధికార ఆర్భాటాలే తప్ప అభివృద్ధి సున్నా: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని దుస్థితికి కాంగ్రెస్ పాలన నిదర్శనమని మండిపడ్డారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టి అధికార ఆర్భాటాల్లో మునిగిపోయిన ఈ ప్రభుత్వానికి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే గట్టి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. హుజురాబాద్, జమ్మికుంటతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యే నాయకత్వంపై నమ్మకంతోనే చేరిక: నాయకులు**

పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న నాయకుడు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి ఆయన నాయకత్వంతోనే సాధ్యమని విశ్వసించి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ ఎన్నికల ఇంచార్జ్ పన్యాల భూపతి రెడ్డి గారు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ - సిఐటియు

**నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి జనవరి 29**




ఈ రోజున భువనగిరిలోని సుందరయ్య భవనంలో భవనంలో తెలంగాణ భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా తెలంగాణ భవన్ నిర్మాణ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు గొరిగి సోములు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం హక్కులను తుంగలో తొక్కుతూ కార్మిక వర్గాన్ని వెట్టి చాకిరి చేయించుకుంటుందని అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను దేశంలో ఉన్న కార్పొరేట్ శక్తులకు అంబానీలకు అప్పజెప్పి వారి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నదని కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా పోరాడే పోరాటాలు చేసే హక్కు గాని సంఘం పెట్టుకునే హక్కు గాని యూనియన్ పెట్టుకునే హక్కు గాని లేకుండా చేస్తూ లేకుండా చేస్తుందని భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న వలస కార్మికుల చట్టం వెల్ఫేర్ బోర్డును లేకుండా చూస్తున్నదని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటంలోకి రావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు మాతయ్య భవనిర్మాణ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి రాధార మల్లేశం నాయకులు వెంకటేశం ఈశ్వరయ్య మారయ్య రాధాకృష్ణ ఎల్లా స్వామి ప్రసాద్ తదితరులు ఎస్ కే శీను తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలపై కఠిన చర్యలు ఇంచార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, పీసీఎన్‌బీ యాక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అత్యవసర పరిస్థితుల్లోనే సీ–సెక్షన్ చేయాలని తెలిపారు. అలాగే నవజాత శిశు మరణాలు జరగకుండా వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.



# అక్షర దీపానికి ఆత్మీయ గౌరవం: అడ్విలింగాల్ దాతలకు గ్రామస్తుల నీరాజనం

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

విద్యే అనంతమైన సంపద అని నమ్మి, తమ సొంత భూమిని పాఠశాల భవన నిర్మాణానికి ధారపోసిన మహానుభావుల త్యాగం అడ్విలింగాల్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. గ్రామ పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలనే ఉన్నత ఆశయంతో 2011లో అంకురార్పణ జరిగిన ఈ విద్యా యజ్ఞం నేడు ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా మారింది.దూరదృష్టితో వేసిన తొలి అడుగుగ్రామ భవిష్యత్తును మార్చాలనే సంకల్పంతో అప్పట్లో పెద్దలు చూపిన చొరవ అసామాన్యమైనది. ముప్పిడి చిరంజీవులు గారు మరియు సుదర్శన్ గారిని ఒప్పించి, 2012లో సుమారు ఒక ఎకరం పొలాన్ని పాఠశాల భవనం కోసం సేకరించడం వెనుక ఉన్న ఆ మహానుభావుల దూరదృష్టి నేటి అడ్విలింగాల్ విద్యా వికాసానికి మూలకారణం.కృతజ్ఞతతో కూడిన సన్మానంతమ భూమిని సమాజం కోసం త్యాగం చేసిన ఆ దాతలను, వారి వారసులను సమున్నతంగా గౌరవించుకోవాలని గ్రామస్తులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థి లోకం నిర్ణయించింది. “మన పిల్లల కోసం వారు చూపిన ఉదారతకు ఎనం ఇచ్చే నిజమైన గౌరవం ఈ కృతజ్ఞతా కార్యక్రమం.“విరాళాలు – సహకారంఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులందరి సహకారం అవసరం. గడువు: ఫిబ్రవరి 10వ తేదీ లోపు మీ ఆర్థిక లేదా వస్తు రూప సహకారాన్ని అందించగలరు. లక్ష్యంమీరు అందించే ప్రతి రూపాయి మన పిల్లల భవిష్యత్తుకు మరియు ఈ వేడుక విజయవంతానికి తోడ్పడుతుంది.మీ సహకారం ఆధారంగానే కార్యక్రమ రూపకల్పన చేయబడుతుంది. కావున, ప్రతి ఒక్కరూ ఈ మహత్తర కార్యంలో భాగస్వాములు కావాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు.మన ఊరు – మన పాఠశాల – మన బాధ్యత! అని తెలిపారు

# సిరిసిల్ల మున్సిపల్‌లో నేటి వరకు నామినేషన్ల వివరాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల లో మున్సిపాలిటీలో కౌన్సిలర్ ఎన్నికల కోసం నేటి వరకు మొత్తం 154 నామినేషన్లు దాఖలయ్యాయి పార్టీల వారీగా చూస్తే బీఆర్ఎస్ నుంచి 51 కాంగ్రెస్ నుంచి 40, బీజేపీ నుంచి 37, సీపీఎం నుంచి 3 నామినేషన్లు వచ్చాయి ఇతర పార్టీల నుంచి మొత్తం 5 నామినేషన్లు దాఖలుకాగా అందులో జనసేన పార్టీ నుంచి 3 ఏఐఎఫ్‌బీ నుంచి 1 సీపీఐ నుంచి 1 ఉన్నాయి అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థులు 18 మంది నామినేషన్లు దాఖలు చేశారు తేదీల వారీగా పరిశీలిస్తే జనవరి 28న 20 నామినేషన్లు, జనవరి 29న 134 నామినేషన్లు దాఖలయ్యాయి నేటి వరకు దాఖలైన నామినేషన్లతో సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల పోరు మరింత ఉత్కంఠభరితంగా మారింది.

**వేములవాడ మున్సిపల్ లో దాఖలైన మొత్తం నామినేషన్లు - 90**

కాంగ్రెస్ – 28బీజేపీ – 24బీఆర్ఎస్ – 21జనసేన – 05సిపిఐ. – 02బిఎస్పి – 01 ఇండిపెండెంట్ – 14గురువారం వరకు ఉన్న వివరాలు



# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల కఠిన చర్య: ఎస్సై రమేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఆశీరెడ్డిపల్లి గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు చందుర్తి ఎస్సై జె. రమేష్ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి టీఎస్ 21 జీ 4512 నంబర్ గల ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అట్టపెల్లి సాయికుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై జె. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

# 41వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పంపరి సుజాత నామినేషన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

41వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పంపరి సుజాత నామినేషన్ వేశారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 41 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పంపరి సుజాత నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పంపరి సుజాత లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్నామని , ఇప్పటివరకు ఏ పార్టీ కూడా మారలేమని, చాలామంది వస్తున్నారు వెళుతున్నారు పార్టీ మారుతున్నారు కానీ మేము పార్టీని నమ్ముకొని ఉన్నామని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారి నయీమ్ భాయ్ గారి ఇలియాస్ గారి ఆదేశాలను అనుసరించి ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో 41 వ కౌన్సిలర్ గా నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలపరిచిన అభ్యర్థి దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి, ప్రఫుల్, చేతన్, అబ్దుల్, ఆంజనేయులు, పాల్గొన్నారు.




# 35వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నిట్టు వినోద భాయ్ నామినేషన్ వేసినారు

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

కామారెడ్డి పట్టణంలో 35వ వార్డుకు చెందిననిట్టు వినోద్ భాయ్ గురువారం రోజు కుటుంబ పెద్దల ఆశీర్వాదం తీసుకొని మరియు తన ఇష్టదైవమైనటువంటి ఆంజనేయ స్వామి గుడికి వెళ్లి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం తన అనుచరులతో కలిసి మరియు వార్డు సభ్యులతో కలిసి మొదటి నామినేషన్ పత్రంనునిట్టు వినోద భాయ్ వెంకట్రావు కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రం దాఖలు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో 35వ వార్డుకు సంబంధించినటువంటి కార్యకర్తలు మరియు అభిమానులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారందరికీ 30 వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిట్టు వినోదాభాయ్ వెంకట్ రావు కృతజ్ఞతలు తెలిపారు.



# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎల్లారెడ్డి మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర,ఎల్లారెడ్డి మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, అభ్యర్థులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా నామినేషన్ ప్రక్రియ నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ గారు ఎల్లారెడ్డి డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి, రాబోయే మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు, ఎల్లారెడ్డి పట్టణంలో శాంతిభద్రతల నిర్వహణ, బందోబస్తు చర్యలు తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ యస్. శ్రీనివాసరావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, ఎల్లారెడ్డి ఎస్‌హెచ్‌ఓ మహేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# చందుర్తి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఉన్నత పాఠశాల చందుర్తి లో ఎస్సీ.ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు కటుకూరి ముఖేష్ ఆధ్యక్షతన చందుర్థి మండల సంఘ నిర్మాణం కార్యక్రమం జరిగినది ఇందులో చందుర్తి మండలానికి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా మోరే కుమార్ ప్రాథమిక పాఠశాల తిమ్మాపూర్ మరియు ప్రధాన కార్యదర్శిగా గంగధర రమేష్ ప్రాథమిక పాఠశాల మూడపల్లి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మహిళా అధ్యక్షురాలిగా నాతరి నాగమణి క్యాషియర్



గా బండ శంకర్ జిల్లా కార్యదర్శులుగా కోరెపు శ్రీనివాస్ బండ నర్సయ్య రాకం రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా సరస్వతి రోండి చంద్రకళ అన్నారుఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మోరె కుమార్ మాట్లాతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిఏ లను ప్రకటించి పిఆర్సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేషారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పేకాట రాయుళ్లు అరెస్ట్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామశివారులోను తాడిపూడి కాలువ కట్ట సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడులలో నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుండి రు. 81,150 /- నగదు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది యదయ్,సురేష్,హరిబాబు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి - నిరుపేదల వైద్య చికిత్సకి ఆర్థిక భరోసా

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి : వేగేశ్వరపురం ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో గురువారం వేగేశ్వరపురం గ్రామానికి చెందిన చెందిన పోలిశెట్టి రామ్ చరణ్ అను వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 43,414/-ల విలువగల చెక్కును కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ సంధర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించడం జరిగిందని. అనంతరం గ్రామంలోని కాలేజీ దగ్గర గల డ్రైన్ ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు సిద్ధ దుర్గాప్రసాద్ తూర్పుగోదావరి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు, ఆళ్ళ హరిబాబు ఏఎంసీ చైర్మన్ , నాదెళ్ల శ్రీరామ్ బిజెపి మండల అధ్యక్షులుఇందుగుల రామకృష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని కైగాల శ్రీనివాసరావు ఉప్పులూరి రమేష్ , కాకర్ల సత్యేంద్ర , అనపర్తి ప్రసాద్ , నామా నరేంద్ర దుగ్గిరాల జగదీశ్ , మద్దూకూరి శంకరం అంబటి కృష్ణమూర్తి కూటమి నాయకులు పాల్గొన్నారు .



# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట ఇందిరమ్మ కాలనీ లో అనారోగ్య సమస్యలు మరియు అధిక అప్పుల కారణంగా ఒక వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, తన తండ్రి వెంకటరావు (49 ) ఉరి వేసుకుని మృతి చెందాడని పులిడిండి రాహుల్ కార్తీక్ తాళ్లపూడి పోలీస్ లకు పిర్యాదు చేసారు. పోలీస్ లో అందించిన సమాచారం మేరకు గత 7 సంవత్సరాలుగా దేవరపల్లి మండలం, గౌరిపట్నం గ్రామంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అటెండర్గా పనిచేస్తున్నారని, అతను కొత్త ఇల్లు కట్టుకుని, దాని కోసం చాలా అప్పులు చేశాడని, మరియు అతను అనారోగ్యంతో కూడా బాధ పడుతున్నాడని, కొన్ని రోజుల క్రితం తన తండ్రి మరియు తల్లి ముని కుమారి గొడవపడి విడిగా వుంటున్నారని పిర్యాదు లో పేర్కొన్నాడు. వంటగదిలో అతని తండ్ర ఉరి వేసుకుని ఉన్న విషయాన్ని పోలీస్ లకు తెలిపాడు. చనిపోయి కనిపించాడు. మృతుడు చీరతో సీలింగ్ ఫ్యాన్కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చెసి దర్యాప్తు చేస్తున్నట్లు తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ తెలిపారు.



# తిరుమల లడ్డు కల్తీ జరగడం నిజం... ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డు తయారీ లో కల్తీ జరిగినట్లు, వైకాపా నాయకులు చేసిన కుంభకోణం సిట్ నివేదిక తో బట్టబయలు అయ్యిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో గురువారం కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి కూటమి నాయకులు బయలుదేరి కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో భక్తులతో కలిసి ఆలయ శుద్ధి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశామని, నాడు మేము చెప్పినట్లు గానే, నేడు సుప్రీం కోర్టు ఆధ్వర్యం లోని సిట్ దర్యాప్తు నిగ్గు తేల్చిందన్నారు. నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేశారని దీనికి వైసీపీ నేతలు ఏం సమాధానం చెపుతారని ప్రశ్నించారు. చుక్క పాలు లేకుండా పూర్తిగా రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో కోట్లాది లడ్డూలు సరఫరా చేశారని, అలాంటి వైసీపీ ముఠాకు నోబెల్ కెమిస్ట్రీ అవార్డు ఇవ్వాల్సిందే అన్నారు. తల్లిపాలు కూడా కల్తీ చెయ్యగల దుర్మార్గులు వైసీపీలో ఉన్నారన్నారు.నెయ్యి కల్తీ చేయలేదు, స్వామివారికి ద్రోహం చేయలేదు అని ప్రమాణం చేయగలరా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నాదేళ్ల శ్రీరామ్, టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, బిజేపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, ఆళ్ళ హరిబాబు, దాయన రామకృష్ణ మరపట్ల కళాధర చక్రవర్తి, వేమగిరి వెంకట్రావు, టిడిపి, జనసేన, బిజేపి మండలాల అధ్యక్షులు సిద్దా దుర్గా ప్రసాద్, బేతిన నారాయణ, అర్జీల్లీ రామకృష్ణ సుంకర సత్తిబాబు, ఉప్పులూరు చిరంజీవి బీవీ ముత్యాలరావు, కాకర్ల సత్యేంద్ర బొల్లిన శివ నాగేంద్ర, గారపాటి రామకృష్ణ ఏరు బండి వీర వెంకట్రావు మురమళ్ళ సత్యనారాయణమూర్తి కొప్పాకు విజయ్ కుమార్ జొన్న బాలకృష్ణ ఎన్డీఏ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# మార్కాపురం జిల్లాలో వినియోగదారుల రక్షణ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి ఓరుగంటి మల్లిక్

నీలగిరి వార్త: మార్కాపురం జిల్లా

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నియమితులైన జిల్లా వినియోగదారుల రక్షణ కౌన్సిల్ను విభజిత జిల్లాల పరిస్థితులకు అనుగుణంగా సమన్వయం చేయాల్సిన అవసరం ఉందని మార్కాపురం జిల్లా వినియోగదారుల సంఘాల ప్రతినిధి ఓరుగంటి మల్లిక్ పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వినియోగదారుల రక్షణ కౌన్సిల్ సమావేశాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా నిర్వహించేవారని ఆయన గుర్తు చేశారు.అయితే ఇటీవల జనవరి 22న ఒంగోల ు లోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వినియోగదారుల రక్షణ కౌన్సిల్ సమావేశానికి కేవలం ప్రస్తుత ప్రకాశం జిల్లాకు చెందిన సభ్యులకే ఆహ్వానం ఇవ్వడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విభజిత ప్రకాశం జిల్లాలో భాగమైన మార్కాపురం జిల్లాకు చెందిన వినియోగదారుల సమస్యలను స్థానికంగా చర్చించేందుకు మార్కాపురం జిల్లా కేంద్రంలోనే ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు.ఈ నేపథ్యంలో ఓరుగంటి మల్లికతో పాటు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ నిర్మాణం ఇంకా పూర్తికాలేదని, అలాగే జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థకు సివిల్ సప్లయ్ ఆఫీసర్ నియమితులైనా కార్యాలయ ఏర్పాట్లు కొనసాగుతున్నాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కారణంగా ఇప్పటివరకు జిల్లా వినియోగదారుల రక్షణ కౌన్సిల్ సమావేశం నిర్వహించలేకపోయామని వివరించారు. అయితే త్వరలోనే మార్కాపురం జిల్లాలో వినియోగదారులకు సంబంధించిన అన్ని సమావేశాలను సంబంధిత అధికారుల సమన్వయంతో నిర్వహిస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఏవైనా లోపాలు ఉంటే తనకు గానీ, జిల్లా సివిల్ సప్లయ్ ఆఫీసర్కు గానీ ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు.



# లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై కూటమి నేతల నిరసన

మార్కాపురం, జిల్లా నీలగిరి వార్త

తిరుపతి తిరుమల దేవస్థానం లో శ్రీ వారి లడ్డు తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని ఆరోపిస్తూ గురువారం లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో కూటమి నేతలు, టీడీపీ నాయకులు, బిజేపి నాయకులు, కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. గత ప్రభుత్వ కాలంలో ఈ కల్తీ జరిగిందని పేర్కొంటూ, దానికి నిరసనగా దేవస్థానం గర్భగుడిని పవిత్ర జలాలతో శుభ్రంగా కడిగి ఆధ్యాత్మిక నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ద్వారా నెయ్యిలో కల్తీ జరిగినట్టు నిగ్గు తేలిందన్నారు. ఇప్పటికైనా జగన్ తన విధానాన్ని మార్చుకోకపోతే 11 కూడా 1 అవుతుందని హెచ్చరించారు. దేవదేవుని ఆగ్రహానికి గురైన కారణంగానే గత ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం 151 సీట్ల నుంచి 11 సీట్లకే పరిమితమైందనివ్యాఖ్యానించారు. ఇది ఒక్కసారి జరిగిందేగాక, భవిష్యత్తులో కూడా ఇదే పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా విధాన మార్పు చేసుకోవాలని సూచించారు.









# హైదరాబాద్‌లో జరిగిన ఛాంపియన్స్ అండర్8 పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన అన్నా విహారిక

నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా

హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్స్ అండర్8 పోటీల్లో చిన్నారి అన్నా విహారిక ద్వితీయ స్థానం సాధించి తన ప్రతిభను చాటింది. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి వచ్చిన పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.అన్నా విహారిక మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మనుమరాలు కాగా, అన్నా కృష్ణచైతన్య కుమార్తె కావడం విశేషం. చిన్న వయసులోనే జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని రాణించడం గర్వకారణంగా మారింది.పోటీల సందర్భంగా అన్నా విహారిక చూపిన పట్టుదల, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యం క్రీడా నిపుణుల ప్రశంసలు అందుకున్నాయి. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత స్థాయి విజయాలు సాధిస్తుందన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చిన్నారి అన్నా విహారికకు రాజకీయ, క్రీడా, సామాజిక వర్గాలకు చెందిన పలువురు అభినందనలు తెలిపారు. ఆమె క్రీడా రంగంలో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.




# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ

కొవ్వు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని దృష్టి లో పెట్టుకుని ఎన్టీఆర్ వైద్య సేవలు ద్వారా కాకుండా ఆరోగ్య ఖర్చులకు సి.ఎం.రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేసి లబ్ధిదారులఇస్తున్న ఘనత ఎన్డీయే కూటమి ప్రభుత్వానిదే నని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తాళ్లపూడి మండలానికి చెందిన 15 మందికి 5 లక్షల రూపాయల విలువైన చెక్ లను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో కలిసి గురువారం స్వయంగా లబ్ది దారులకు అందించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని గాలి కొదిలేసారని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు అన్నదేవరపేట, పెద్దెవం, మలకపల్లి, తిరుడు మెట్ట తాడిపూడి, తాళ్లపూడి, ప్రక్కిలంక, అన్నదేవరపేట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఆళ్ల హరిబాబు మండల టీడీపీ అధ్యక్షులు సిద్దా దుర్గారావు ఎంపీటీసీ హరిబాబు నామన చిన్న బూరయ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పని దినాలు పెంచినందుకు ఉపాధి హామీ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలా...?

- గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడం కోసమే వి బి జి రామ్ చట్టం..
- కేవలం చట్టంలో రామ్' అనే పేరున్నందుకే
'వి.బి.జి. రామ్ జీ' ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్:
- వి బి జి రామ్ చట్టంపై తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం...
- మీడియా సమావేశంలోబీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు.

**కరీంనగర్ నీలగిరి వార్త:**

ఉపాధి హామీ పథకంలో విప్లవాత్మక మార్పులు తెస్తూ, కూలీల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వికసిత భారత్ గ్యారెంటీ వి బి జి బిరామ్ జీ – 2025' చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడం దారుణమని, పని దినాల పెంపే లక్ష్యంగా, గ్రామ స్వరాజ్యం బలోపేతమే లక్ష్యంగా తీసుకువచ్చిన వి బి జి రామ్ చట్టంపై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తుందని , కేవలం వి బి జి రామ్ చట్టంలో 'రామ్' అనే పేరున్నందుకే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ దివాళాకోరుతనానికి నిదర్శనమని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. గురువారం రోజున మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడారు.వి బి జి రామ్ చట్టంపై బుధవారం రోజున మానకొండూరులో తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలను బిజెపి జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వి బి జి రామ్ చట్టంపై దుష్ప్రచారం చేయడం, ప్రజలను తప్పుదారి పట్టించడమే లక్ష్యంగా కాంగ్రెస్ నేడు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ మంచి పని చేపట్టినా అడ్డుపడటమే కాంగ్రెస్ అలవాటుగా మార్చుకుందని ఆయన ఘాటుగా విమర్శించారు. 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం తీసుకున్న అనేక చారిత్రాత్మక నిర్ణయాలను వ్యతిరేకించిన కాంగ్రెస్‌ను దేశ ప్రజలు ఇప్పటికే తిరస్కరించిన ఇంకా ఆ పార్టీకి బుద్ధి రావడం లేదన్నారు. దేశ ప్రజల కోసం, దేశహితం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రజల మద్దతుతో మూడోసారి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలతో నేడు కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితం చేసినా ఆ పార్టీ తీరు మారలేదని ఎద్దేవా చేశారు. ప్రధానంగా వి బి జి రామ్ చట్టంపై కూలీలకు ఏటా 125 రోజుల పని కల్పించే చట్టబద్ధమైన గ్యారెంటీ, పనిచేసిన 15 రోజుల్లోపే నేరుగా ఖాతాల్లోకి వేతనాల జమ, దేశవ్యాప్తంగా ఉపాధి హామీ బడ్జెట్‌ను రూ. 86 వేల కోట్ల నుంచి



రూ. 1.50 లక్షల కోట్లకు పెంచడం జరిగిందని తెలిపారు. చట్టం వల్ల తెలంగాణకు అదనంగా రూ. 346 కోట్ల నిధులను కేటాయించి ఉపాధి కూలీలకు కేంద్రం అండగా నిలబడిందని ఆయన పేర్కొన్నారు.డిజిటల్ హాజరు ద్వారా అవినీతికి తావులేకుండా అర్హులైన కూలీలకు సరైన వేతనం అందుతుందనికాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2004 నుంచి 2014 వరకు కేవలం 1,89 వేల కోట్ల రూపాయలు ఉపాధి పనికి కేటాయిస్తే నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం 2014 నుంచి 2024 వరకు 8 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఉపాధి హామీ చట్టంపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బీజేపీ కార్యకర్తలు గ్రామగ్రామాన తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి, భూగర్భ జలాల పెంపునకు, మౌలిక వసతుల కల్పనకు ఈ చట్టం ఎంతో దోహదపడుతుందని వివరించారు. కూలీల కడుపు కొట్టేలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌కు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందిరాజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల, వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, వి బి జి రామ్ జి జిల్లా కన్వీనర్ కరివేద మహిపాల్ రెడ్డీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్,మియపురం లక్ష్మణచారి, సోన్నకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, బొగ్గుల రమేష్,వార్డు సభ్యులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, పోచంపల్లి శ్రీనివాస్,మీసా రమణయ్య,కొంఢ్ర వరప్రసాద్,మాదాసు కుమార్, మీసా రాజేష్,రమేష్ పాల్గొన్నారు.

# మార్కాపురం కోర్టుకు తొలిసారి మహిళ ఏపిపి కరణం విజయలక్ష్మి

**నీలగిరి వార్త:మార్కాపురం జిల్లా**



మార్కాపురంలోని 6వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానానికి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి)గా కరణం విజయలక్ష్మిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జి. విజయ్‌కుమార్ గురువారం ఆమెకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె ఈ పదవిలో మూడు సంవత్సరాలపాటు కొనసాగనున్నారు.కరణం విజయలక్ష్మి 2007వ సంవత్సరంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా ఎంపికయ్యారు. అయితే అనివార్య కారణాల వల్ల న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టలేదు. ప్రస్తుతం మార్కాపురం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు.శతాబ్ద కాలం చరిత్ర కలిగిన మార్కాపురం కోర్టులో ఒక మహిళ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులవడం ఇదే తొలిసారి కావడం విశేషం.విజయలక్ష్మి భర్త కె. శ్రీనివాస చౌదరి సీనియర్ న్యాయవాదిగా సేవలందించడంతో పాటు, గతంలో మార్కాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ, తనను ఏపిపిగా నియమించేందుకు సహకరించిన గౌరవ న్యాయమూర్తులకు, అలాగే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఏపిపిగా నియమితులైన విజయలక్ష్మిని పలువురు న్యాయవాదులు కలిసి అభినందనలు తెలిపారు.

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బెయిల్‌తో వైసీపీ వర్గాల్లో ఆనందం

- సయ్యద్ గౌస్ మొహిద్దీన్

**నీలగిరి వార్త:మార్కాపురం జిల్లా**



అక్రమ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టయిన వైసీపీ కీలక నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరు కావడంతో ఆయన జైలు నుంచి విడుదలవ్వనున్నారు. ఈ సందర్భంగా వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.రాజకీయ విభేదాల కారణంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయడం తగదని ఆయన సూచించారు. ఇటువంటి చర్యలను విడనాడి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని కూటమి నేతలకు సూచించారు.ఏ తప్పు చేయని, పార్టీలో కీలకంగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలాంటి నాయకులపై కేసులు బనాయించడం వల్ల ప్రజల్లో వారి పట్ల మద్దతు మరింత పెరుగుతుందే తప్ప, తగ్గదని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అభిప్రాయపడ్డారు.

# డీపీఓ గారిని కలిసిన అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్ , ఉపసర్పంచ్ తుళ్ళూరి ప్రకాశ్

**నీలగిరి వార్త: జనవరి 29, పినపాక ప్రతినిధి.**



ఈ రోజు జిల్లా పంచాయతీ అధికారిని సర్పంచ్ , ఉపసర్పంచ్ కలసి అశ్వాపురం గ్రామపంచాయతీకి కావలిసిన అదనపు ట్రాక్టర్, గ్రామపంచాయతీ బిల్డింగ్ స్థలం, వారంతపు సంతకు స్థలం మరియు గ్రామపంచాయితీ అదనపు సిబ్బంది కొరకు మెమొరాండం ఇవ్వనైనది.మెయిన్ రోడ్డుకు ఇరువైపుల సుమారుగా 160 దుకాణములు కలవు. గ్రామ పంచాయితీ పెద్దది కావడం వలన ఇంటింటికి చెత్త సేకరణ చేయుటకు ఉన్న (1) ఒక ట్రాక్టర్ ద్వారా సాధ్యం కావడం లేదు అని. గత 2సంవత్సరాలు గా గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు లేక సుమారు 140విధులలోలి తడి చెత్త, పొడి చెత్త, కు ఊర్లులో ఉన్న చెత్త చెదారం, ముళ్ళ కంపలు, పెట్ట దిబ్బలు మొదలగు వాటి వల్ల పారిశుద్ధ్యం చేయుటకు బాగా ఇబ్బంది అవుతుంది. అని గ్రామపంచాయితీకి అదనపు ట్రాక్టర్ ,ట్రాలీ మరియు అదనపు సిబ్బంది 5 గురుని నియమించడం కొరకు డీపీఓ గారికి మెమొరాండం అందించడం జరిగింది. అశ్వాపురం మేజర్ పంచాయతీ కావున సంవత్సరానికి వారం- వారం సంత ద్వారా రూ. 6,00,000 రూపాయలు గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుంది. కానీ ఇట్టి నిర్వహించే వారపు సంత అశ్వాపురం ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డుకు ఇరువైపులా కలదు. ఇట్టి వారంతపు సంతకు సరైన స్థలం లేకపోవడం వల్ల రోడ్డు పై వచ్చే పోయే వాహనాలకు రైతులకు, పాడె పశువులకు, ప్రభుత్వం ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతూ ఏన్నో యాక్సిడెంట్లు కు గురి అవుతున్నాయి అని తెలియజేయడం జరిగింది. గ్రామపంచాయతీ బిల్డింగు అప్పటి ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ మంత్రివర్యులు శ్రీ జలగం వెంగళ రావు గారు 1970 సం" లో అనగా 55సం"లు అప్పటి గ్రామ జనాభా ప్రకారం గ్రామ పంచాయతీని చిన్న చిన్న గదులతో బిల్డింగ్ ను నిర్మించడం జరిగింది. ఇప్పుడు అట్టి గ్రామపంచాయతీ బిల్డింగ్ శిథిలా వ్యవస్థలో ఉండి అనేక సార్లు బిల్డింగ్ ను మరమత్తులు చేసిన కూడా స్లాబ్ పెచ్చులు ర్యాలీ మీద పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్న జనాభా 20,000 పైన కలిగి ఉన్నారు. సదరు అశ్వాపురం లో వివిధ ప్రభుత్వం స్థలాలు. ఆర్ అండ్ బి ఆఫీస్, ఆర్టీసీ బస్టాండ్ ,వెటర్నరీ హాస్పిటల్, ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఖాళీ స్థలాలను డిపిఒ గారికి చూపించడం జరిగింది. ఇట్టి విషయాలు అన్నిటిని త్వరగా పరిష్కరిస్తారని చెప్పడం జరిగింది.

# సత్తి భాస్కర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వడ్డీ రఘురాం

**తాడేపల్లిగూడెం జనవరి 29 నీలగిరి వార్త:**

తాడేపల్లిగూడెం పట్టణంలోని తాళ్లముదునూరుపాడు 18వ వార్డులో వైసీపీ నాయకులు సత్తి భాస్కర్ రెడ్డి గారి తల్లి సత్తి కనక భాస్కరం ఇటీవల అకాల మరణ చెందినారు. ఆ విషయం తెలుసుకున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ వడ్డి రఘు రామ్ నాయుడు గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పారు పరామర్శలో వడ్డీ తో పాటు మాజీ కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, 18 వ వార్డు వైసిపి ఇన్చార్జ్ ద్వారంపూడి ప్రేమ్ కిరణ్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు మాకరాజు సతీష్, అంజిరెడ్డి, పట్నాల గణపతి తదితరులు పాల్గొన్నారు.




# హ్యాకర్లపై వేధింపులు తగవు

- వారికి రుణాలిచ్చి ఆదుకోవాలి- హ్యాకర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి
- ఇళ్లు, ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి - సిఐటియు నగరశాఖ డిమాండ్

**విజయవాడ,జనవరి 29**

**నీలగిరి వార్త:**

మున్సిపల్ అధికార్ల, పోలీస్‌ల వేధింపులు ఆపాలని,అర్హులైన వారందరికీ బ్యాంకుల ద్వారా ముద్ర రుణాలను మంజూరు చేయాలని, హాకర్లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఇల్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, వ్యాపార కూడళ్ళలో టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దోనేపూడి అన్నారు. .కాశీనాథ్ మాట్లాడుతూ హాకర్స్ మరియు తోపుడు బండ్ల మీద వ్యాపారం చేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వడ్డీ లేని ఋణాలు ఇవ్వాలని, పోలీస్, మున్సిపల్ అధికారుల వేధింపులు ఆపాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 11 కేంద్ర కార్మిక సంఘాలు,ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి.కావున ఈ సమ్మెలో చిరువ్యాపారాలు చేసుకునే హాకర్లందరూ వ్యాపారం బంద్ చేసి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సమ్మె రోజు జరిగే ప్రదర్శన సభలను జయప్రదం చేయాలని హాకర్స్ / తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) పిలుపునిస్తున్నది. కేంద్రంలోని మూడోసారి అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా వ్యవహరిస్తుంది. కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికుల్ని కట్టు బానిసలుగా చేస్తుంది.ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ వంటి ప్రజలకు నష్టం చేసే అనేక విధానాలను అమలు చేసి దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీసింది. దీనితో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న హాకర్ల పరిస్థితి మరింత దిగజారి కుటుంబాలను నడుపుకోవడం కూడా కష్టంగా మారింది. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విజయవాడ నగరంలో చిరువ్యాపారాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న హాకర్లు వేలాది మంది ఉన్నారు. వీరంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే. ప్రభుత్వం ఉపాధి చూపించకపోయినా.ఎవరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధితో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. హాకర్లు బట్టలు, పండ్లు, పూలు, తినుబండారాలు, కూరగాయలు. ఆకుకూరలు, ఎ÷–లాస్టిక్, ఫ్యాన్సీ సామాన్లు, నిత్యావసర సరుకులను రోడ్సైడ్ ఫుట్పాత్ల మీద, మార్కెట్ల కూడళ్ళలో, తోపుడుబండ్లు, సైకిళ్ళు, ఎ÷–లాట్ఫారం రిక్షాల ద్వారా ఇంటింటా తిరుగుతూ అమ్ముతుంటారు. వీరి ఉపాధిని దెబ్బతీసి నోటి దగ్గర కూడును లాగేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మున్సివల్, అధికారులు, పోలీసుల వేధింపులు పెరిగాయి.ట్రాఫిక్ కు ఇబ్బందనే పేరుతో తొలగిస్తున్నారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే.దుర్గారావు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఉపాధి కల్పించకపోగా ఉన్న షాపులు, బండ్లను బలవంతంగా తొలగిస్తున్నారు. ÷న్లు వేసి కేసులు నమోదు చేస్తున్నారు. అన్ని ప్రాంతాల్లోనూ ఆశీళ్ళు బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఉపాధి కాపాడుకునేందుకు, భారాలను, కేసులను ఎదుర్కొనేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలి. పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలకు లక్షల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు మాఫీ చేసిన మన ప్రభుత్వాలు ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందిస్తున్న హాకర్లకు కనీసం బ్యాంకు లోన్లు కూడా ఇవ్వటంలేదు. అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, టిఫిన్ బండ్లు నడుపుకునే వారికి కమర్షియల్ గ్యాస్ సిలిండర్ పద్ధతి రద్దుచేసి, సాధారణ సిలిండర్ ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకోవటంలేదు. మనమే కాకుండా అనేక తరగతుల కార్మికులు, ఉద్యోగులు ప్రభుత్వ విధానాలతో ఇబ్బందులు పాలవుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మె పిలుపులో హాకర్స్ కూడా భాగస్వాములు కావాలి. ఇతర కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ఈ క్రింది పేర్కొన్న మన డిమాండ్లు కూడా పరిష్కరించాలని కోరుతూ జరిగే సమ్మెలో వ్యాపారాలు బంద్ చేసి పాల్గొందామని పిలుపునిచ్చారు. హాకర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.జీవిత బీమా, ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు, విజయవాడ హాకర్స్ మరియు తోపుడు బండ్లు యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు, బి.వెంకటేశ్వరరావు, సి.హెచ్.మురళి.కార్యనిర్వహణ కార్యదర్శి బి.లక్ష్మణ్,నగర నాయకులు స్రవంతి, మస్తాన్, సూరమ్మ, సాయి, బొర్రా లక్ష్మీ,పద్మ, పిడుగు శ్రీను,రాము, మున్నా, వాసు,గోపీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జీవ వైవిధ్య సదస్సు

**ఏలేశ్వరం, జనవరి 29,**

**నీలగిరి వార్త:**



నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి జీవ వైవిధ్య సదస్సు ను శుక్రవారం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత ఒక ప్రకటన ద్వారా గురువారం వెల్లడించారు. స్థానిక ఎన్ కన్వెన్షన్ హాల్లోప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం వృక్ష , జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నిర్వహింపబడు సదస్సు కు ప్రపంచ మేధావులు తరలివస్తున్నారని కావున విద్యార్థినీ విద్యార్థులు తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. పిఎం ఉషా ఆర్థిక సహాయంతో శుక్రవారం ప్రపంచ స్థాయి జీవ వైవిధ్య సదస్సు ఎన్- కన్వెన్షన్ నందు ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి, ఉపకులపతి, ప్రిన్ కాన్సర్న విశ్వవిద్యాలయం, లిమా, పెరు దక్షిణ అమెరికా ముఖ్య అతిది గా పాల్గొంటారని, ఆచార్య వత్సవాయ రాజు(కాకతీయ విశ్వవిద్యాలయ కీలక ఉపన్యాసకుని)గా , ఫిరోజ్ షాహ్ అజబైజాన్ దేశం , ఆచార్య మధు సూదన రెడ్డి( యోగివేమన విశ్వ విద్యాలయం కడప), ఆచార్య వెంకయ్య( ఆంధ్ర విశ్వవిద్యాలయం , విశాఖపట్నం) డా. శంకర రావు ( శాస్త్ర వేత్త , బొటానికల్ సర్వే ఒఫ్ ఇండియా) ఉపన్యాసకులుగా విచ్చేయనున్నారు అన్నారు. వివిద , ప్రాంతాల అధ్యాపకులు, ఆచార్యులు, పరిశోధకులకు , వివిద కళాశాలల విద్యార్థినీ విద్యార్దులు పాల్గొంటారు అని తెలిపారు. ఔత్సాహికులు విచ్చేసి సదస్సు విజయవంతం చేయవలసిందిగా ప్రిన్సిపాల్ సునీత విజ్ఞప్తి చేశారు.

# బయటపడ్డ భారత్ బలహీనత!



స్వదేశంలో న్యూజిలాండ్?తో జరుగుతున్న టీ20 సిరీస్?లో భారత్ తొలి ఓటమి చవిచూసింది. ఐదు మ్యాచ్?ల సిరీస్?లో హ్యాట్రిక్ విజయాలతో భారత్ జోరు మీదుండడంతో క్వీన్?స్వీప్ పక్కా అని ఫ్యాన్స్ భావించారు. కానీ, బుధవారం విశాఖపట్టణంలో జరిగిన నాలుగో మ్యాచ్?లో 50 పరుగులు తేడాతో కివీస్ నెగ్గింది. 216 పరుగుల భారీ ఛేదనలో భారత్ 18.4 ఓవర్లలో 165 స్కోర్?కే పరిమితమైంది. దీంతో టీమ్ఇండియా అభిమానుల్లో ఓ విషయంపై ఆందోళన నెలకొంది. పొట్టి ఫార్మాట్‌లో టీమ్ఇండియా దూసుకుపోతున్నప్పటికీ, టీ20 వరల్డ్?కప్ ముంగిట ఓ అంశం కలవరపెడుతోంది. టీ20ల్లో ఇప్పటికే భారత్ వరుసగా 11 సిరీస్?ల్లో విజయం సాధించి జోష్?లో ఉంది. అయితే 210ం పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మాత్రం తడబాటుకు గురవుతోంది. జట్టులో స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ టీ20 చరిత్రలో టీమ్ఇండియా ఇప్పటిదాకా 210 పరుగులకు పైగా లక్ష్యాన్ని ఒక్కసారి కూడా ఛేదించలేదు. దీంతో ఇది వరల్డ్?కప్ ముంగిట భారత్?కు బలహీనతే అని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. భారత్? ు20 క్రికెట్‌లో ఇప్పటిదాకా 118 సార్లు ఛేజ్ చేసింది. అందులో 80 మ్యాచ్?ల్లో విజయం సాధించింది. ఇందులో ఒక్క మ్యాచ్?లో కూడా 210ం టార్గెట్ లేకపోవడం గమనార్హం. మరో 34 టీ20ల్లో ఓటమి పాలైంది. మిగిలిన నాలుగు మ్యాచ్‌ల ఫలితాలు తేలలేదు. వాస్తవానికి టీమ్ఇండియా తొలుత బ్యాటింగ్ చేసిన సందర్భాల్లో భారీ స్కోర్లు సాధించింది. ఈ సిరీస్?లోనూ మూడో మ్యాచ్?లో 154 పరుగుల లక్ష్యాన్ని 10 ఓవర్లలోనే అందుకొని రికార్డు సృష్టించింది. అయితే ఆ తర్వాత మ్యాచ్?లో మాత్రం డీలా పడిపోయింది. సిరీస్?లో జోష్?మీదున్న భారత్ 216 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోవడం అభిమానులకు నిరాశ కలిగించింది. త్వరత్వరగా వికెట్లు పడడం, ఒత్తిడి పెరిగిపోవడంతో ఓటమి చవిచూసింది. ఈ నేపథ్యంలో టీ20ల్లో 210 కంటే ఎక్కువ పరుగులు సాధిస్తే భారత్?పై విజయం ఖాయం అనే పరిస్థితి తలెత్తింది. ఇది ప్రత్యర్థులకు అవకాశంగా మారుతోంది. ఒకవేళ తొలుత బ్యాటింగ్ చేసి 201కంటే ఎక్కువ రన్స్? చేస్తే, టీమ్ఇండియాను ఒత్తిడిలోకి నెట్టవచ్చు అని భావించే అవకాశం ఉంది. అందుకే ఇప్పటికైనా భారీ ఛేదనలో టీమ్ఇండియా ఒత్తిడికి లోనవకుండా, ఎంతటి లక్ష్యాన్నైనా అందుకునేలాగా జట్టులో మార్పు రావాలని ఆశిస్తున్నారు. మరో 9 రోజుల్లో పొట్టి కప్పు టోర్నమెంట్ షురూ కానుంది. ఇది మెగా టోర్నమెంట్ కాబట్టి, ఇందులో మేటి జట్లతోనూ ఆడాల్సి ఉంటుంది. ముఖ్యంగా నాకౌట్? మ్యాచ్?ల్లో ఇలాంటి పరిస్థితి తలెత్తితే, పట్టు వీడకుండా పోరాడాల్సిందే. లేదంటే టోర్నీ నుంచి నిష్క్రమించే ప్రమాదం ఎదురయ్యే అవకాశం ఉంది.



# ఓటమితో గుణపాఠం నేర్చుకున్నాం

## టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

వైజాగ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో ు20 మ్యాచ్‌లో భారత జట్టు 50 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. సొంత గడ్డపై భారత్‌కు ఇది రెండో అతిపెద్ద ఓటమిగా నమోదైంది. గతంలో దక్షిణాఫ్రికా చేతిలో 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. సిరీస్‌ను ఇప్పటికే కైవసం చేసుకున్న భారత జట్టు, ఈ మ్యాచ్‌లో పలు ప్రయోగాలకు దిగింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పోస్ట్-మ్యాచ్ ఇంటర్వ్యూలో పేర్కొన్న ప్రకారం, జట్టు ఒక బ్యాట్స్‌మెన్‌ను తగ్గించుకుని, ప్రారంభంలో రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత 180-200 లక్ష్యాన్ని ఛేదించాలనే ఇలా చేశామని చెప్పాడు. మొదట బ్యాటింగ్‌లో అద్భుతాలు చేశాం. ఒకవేళ 180 లేదా 200 చేజ్ చేయాలనుకున్నప్పుడు రెండు లేదా మూడు వికెట్లు కోల్పోతే మిగిలిన బ్యాటర్లు ఎలా ముందుకు తీసుకెళ్తారన్నది ఆలోచించాం. ప్రపంచకప్ స్క్వాడ్‌లో ఉన్న ఆటగాళ్ల అందరికి ఛాన్స్ ఇవ్వాలనుకున్నాం. ఇట్స్ ఏ గుడ్ చాలెంజ్. మళ్లీ అవకాశం వస్తే ఈసారి చేజ్ చేస్తాం. గుణపాఠం నేర్చుకున్నాం' అని సూర్య అన్నాడు. న్యూజిలాండ్ 215 పరుగులు చేయగా, భారత్ ఛేదనలో 165 పరుగులకే ఆలౌట్ అయింది. శివమ్ దూబె 23 బంతుల్లో 65 పరుగులు చేసి అద్భుతమైన పోరాటం కనబరిచాడు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ రెండు వికెట్లు, కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీశారు. న్యూజిలాండ్ తరపున టిమ్ సైఫర్ట్, డెవాన్ కాన్వే బలమైన భాగస్వామ్యం నెలకొల్పగా, మిచెల్ సాంట్నర్ అద్భుతమైన బౌలింగ్ (3/26)తో రాణించాడు. ఈ ఓటమి టీ20 ప్రపంచ కప్ ముందు జట్టుకు కొన్ని పాఠాలను నేర్పింది.

# మహేష్ బాబు నా ఫేవరేట్ తెలుగు హీరో

## టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు అంటే తనకు చాలా ఇష్టమని టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపాడు. ఖాళీ సమయంలో మహేష్ బాబు సినిమాలు చూస్తానని, ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడే సమయంలో తెలుగు సినిమాల గురించి సహచర ఆటగాళ్లతో బాగా చర్చిస్తానని చెప్పుకొచ్చాడు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా తనకు పిచ్చెక్కించిందని తెలిపాడు. ఈ సినిమాలోని అల్లు అర్జున్ మేనరిజమ్ తనను బాగా ఆకట్టుకుందని చెప్పాడు. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో అభిషేక్ శర్మ దుమ్మురేపుతున్నాడు. తొలి టీ20లో విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగిన అభిషేక్.. రెండో టీ20లో మాత్రం గోల్డెన్ డకౌట్ అయ్యాడు. మూడో టీ20లో మరోసారి తన విశ్వరూపం చూపించాడు. 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది 10 ఓవర్లలోనే మ్యాచ్ ముగించాడు. నాలుగో టీ20లో మరోసారి అభిషేక్ శర్మ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. దాంతో ఈ మ్యాచ్‌లో భారత్ 50 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ప్రత్యర్థి బౌలర్లకు సింహ స్వప్నంగా మారిన అభిషేక్ శర్మ.. టీమిండియాకు కీలక ప్లేయర్‌గా ఎదిగాడు. ఎంతలా అంటే అభిషేక్‌ను ఔట్ చేస్తే మ్యాచ్ గెలిచినట్లేనని ప్రత్యర్థి కెప్టెన్లు ఫీలయ్యేంత. గతంలో విరాట్ కోహ్లీ ఈ స్టార్‌డమ్‌ను సొంతం చేసుకోగా.. అతని స్థానాన్ని అభిషేక్ శర్మ ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాడు. గత కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న అభిషేక్ శర్మ.. తెలుగు అభిమానులకు సుపరిచితమే. సినిమా, క్రికెట్ అంటే పడిచచ్చే తెలుగు ఫ్యాన్స్.. అభిషేక్ శర్మ ఫేవరేట్ తెలుగు హీరో గురించి తెలుసుకునేందుకు తెగ ఆరాటపడుతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ నిర్వహించిన ఒక ఫన్ ఇంటర్వ్యూలో అభిషేక్ శర్మ.. తన ఫేవరేట్ తెలుగు హీరో మహేష్ బాబు అని తెలియజేశాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు మహేష్ బాబు సినిమాల గురించి, ఆయనకు ఉన్న క్రేజ్ గురించి తన సహచర తెలుగు ఆటగాళ్లను అడిగి తెలుసుకుంటుంటానని చెప్పాడు. తాను తెలుగు సినిమా చూస్తానని, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా బాగా నచ్చిందని చెప్పాడు. ఈ సినిమాలోని అల్లు అర్జున్ మేనరిజమ్స్‌ను మైదానంలో కూడా అనుకరించాడు. అల్లు అర్జున్ స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్ ఇష్టమని ఓ ఇంటరాక్షన్‌లో తెలిపాడు. ఆర్ఆర్ఆర్ సినిమాపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురిపించాడు. ముఖ్యంగా నాటు నాటు పాట బాగుందని, ఎన్టీఆర్, రామ్‌చరణ్ అద్భుతమైని కొనియాడాడు. తెలుగు ప్లేయర్లు నితీష్ రెడ్డి, తిలక్ వర్మల సాయంతో తెలుగు డైలాగ్స్ నేర్చుకుంటానని చెప్పాడు. హైదరాబాద్ బిర్యానీ అంటే తనకు చాలా ఇష్టమని, రామోజీ ఫిల్మ్ సిటీలో సినిమా షూటింగ్ చూడాలని ఉందని తెలిపాడు.

# ఇషాన్ కిషన్ రీఎంట్రీ ఇవ్వనున్నాడా?

## తిరువనంతపురం వేదికగా ఆఖరి టీ20

న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో హ్యాట్రిక్ విజయాలతో జోరు కనబర్చిన టీమిండియాకు ఊహించని పరాజయం ఎదురైంది. వైజాగ్ వేదికగా జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. ఈ ఓటమితో టీమిండియా బలహీనతలు బయటపడ్డాయి. ఇరు జట్ల మధ్య ఆఖరి టీ20 తిరువనంతపురం వేదికగా శనివారం జరగనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ ముందు టీమిండియా ఆడుతున్న ఆఖరి మ్యాచ్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సిరీస్‌లో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్ తన హోమ్ టౌన్‌లో చెలరేగి ఫామ్ అందుకుంటాడా? లేక వైఫల్యాన్ని కొనసాగిస్తాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఆఖరి టీ20లోనూ శ్రేయస్ అయ్యర్‌కు నిరాశే ఎదురు కానుంది. టీ20 ప్రపంచకప్ జట్టులో భాగంగా ఉన్న ఆటగాళ్లందర్నీ ఆడించాలనే ఉద్దేశంతోనే ఇతర ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడం లేదని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ క్రమంలోనే అయ్యర్ మరోసారి బెంచ్‌కే పరిమితం కానున్నాడు. నాలుగో టీ20కి దూరమైన ఇషాన్ కిషన్ రీఎంట్రీ ఇవ్వనున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌లు ఆడిన జస్‌ప్రీత్ బుమ్రాకు వర్క్‌లోడ్‌మేనేజ్‌మెంట్‌లో భాగంగా విశ్రాంతి ఇవ్వవచ్చు. ఒకవేళ అతన్ని కొనసాగించాలనుకుంటే హర్షిత్ రాణాపై వేటు పడుతుంది. నాలుగో టీ20లో రాణా ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. మరోసారి ఎక్స్‌ట్రా బౌలర్‌తో ఆడాలనుకుంటే మాత్రం ముగ్గురు పేసర్లు బరిలోకి దిగుతారు. వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడిన కుల్దీప్ యాదవ్‌కు ఆఖరి టీ20 నుంచి విశ్రాంతి కల్పించవచ్చు. అక్షర్ పటేల్ గాయంతో దూరమవడంతో జట్టులోకి వచ్చిన కుల్దీప్ యాదవ్ వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడాడు. గత రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న వరుణ్ చక్రవర్తి.. కుల్దీప్ యాదవ్ స్థానంలో బరిలోకి దిగుతాడు. రవి బిష్ణోయ్‌ను తప్పించాలనుకుంటే కుల్దీప్ యాదవ్ జట్టులో కొనసాగుతాడు. ఆఖరి మ్యాచ్‌కు కూడా అక్షర్ పటేల్ దూరం కానున్నాడు. రుసగా నాలుగు టీ20ల్లో విఫలమైన సంజూ శాంసన్‌కు తన హోమ్ గ్రౌండ్‌లో ఆఖరి అవకాశం ఇవ్వనున్నారు. ఈ మ్యాచ్‌లో రాణించకపోతే సంజూ శాంసన్ తుది జట్టులో చోటు కోల్పోవడం ఖాయం. మిగతా బ్యాటింగ్ కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు. సంజూకు జతగా అభిషేక్ శర్మ ఆడనుండగా.. ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే మిడిలార్డర్‌లో ఆడనున్నారు. హార్దిక్ పాండ్యా బ్యాట్ ఝులిపించాల్సిన అవసరం ఉంది.





# టెన్నిస్‌లో షేక్ హ్యాండ్ వివాదం!

టెన్నిస్ కోర్టులో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌ను తలపించేలా హై టెన్షన్ నెలకొంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సెమీఫైనల్ పోరులో క్రీడా స్ఫూర్తి కంటే రాజకీయ సెగలే ఎక్కువగా కనిపించాయి. ఉక్రెయిన్ క్రీడాకారిణి ఎలినా స్విటోలినా, బెలారస్ స్టార్ అరీనా సబలెంకా మధ్య జరిగిన ఈ మ్యాచ్ క్రీడాభిమానులను విస్మయానికి గురిచేసింది. సాధారణంగా టెన్నిస్ మ్యాచ్ ప్రారంభానికి ముందు, ముగిసిన తర్వాత ఆటగాళ్లు నెట్ వద్ద చేతులు హ్యాండ్‌షేక్ ఇవ్వడం ఆనవాయితీ. కానీ ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీఫైనల్‌లో ఈ సంప్రదాయం కనుమరుగైంది. వరల్డ్ నంబర్-1 అరీనా సబలెంకా మ్యాచ్ ప్రారంభానికి ముందు సంప్రదాయబద్ధంగా ఫొటోల కోసం సిద్ధమవ్వగా.. ఎలినా స్విటోలినా ఆమెతో కలిసి ఫొటో దిగడానికి నిరాకరించారు. ఆ తర్వాత నెట్ దగ్గరకు వచ్చినప్పటికీ.. ఇద్దరూ కనీసం కళ్లలోకి చూసుకోలేదు, షేక్ హ్యాండ్ ఇచ్చుకోలేదు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి రష్యా, బెలారస్ క్రీడాకారులతో చేతులు కలపకూడదనే ఉక్రెయిన్ ప్లేయర్ల నిర్ణయంలో భాగంగానే స్విటోలినా ఇలా చేశారు. రష్యాకు బెలారస్ మద్దతు ఇస్తున్న నేపథ్యంలో ఆ దేశ క్రీడాకారులతో చేతులు కలపడం తమ దేశ ప్రజలను అవమానించడమేనని స్విటోలినా భావిస్తున్నారు. ఇలా చేయడం ద్వారా ఉక్రెయిన్ పక్షాన ఒక బలమైన రాజకీయ సందేశాన్ని ఇస్తున్నట్లు ఆమె గతంలోనే స్పష్టం చేశారు. కేవలం షేక్ హ్యాండ్ విషయంలోనే కాకుండా, మ్యాచ్ జరుగుతున్న సమయంలోనూ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒక ర్యాలీ సమయంలో సబలెంకా గట్టిగా అరవడంతో, అంపైర్ దానిని 'హింద్రెన్స్' (ఆటకు ఆటంకం)గా పరిగణించి పాయింట్ కట్ చేశారు. అంపైర్ నిర్ణయంపై సబలెంకా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వీడియో రివ్యూ కావాలని పట్టుబట్టి అంపైర్‌తో వాదించడంతో ఆట కాసేపు నిలిచిపోయింది. దీంతో మైదానంలో వాతావరణం మరింత వేడెక్కింది. ఇదిలా ఉండగా.. మహిళల సింగిల్స్ సెమీఫైనల్‌లో ఎలినా స్విటోలినాపై ఘనవిజయం సాధించి అరీనా సబలెంకా వరుసగా నాలుగోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. రాజకీయ ఉద్రిక్తతల మధ్య సాగిన ఈ పోరులో సబలెంకా తన దూకుడుతో అభిమానులను అలరించింది. రాడ్ లేవర్ ఎరీనాలో జరిగిన ఈ హై-వోల్టేజ్ పోరులో సబలెంకా 6-2, 6-3 తేడాతో స్విటోలినాను మట్టికరిపించింది. కేవలం 1 గంట 16 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఈ గెలుపుతో సబలెంకా ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఓపెన్ ఎరాలో ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో వరుసగా నాలుగు సార్లు ఫైనల్‌కు చేరిన మూడో క్రీడాకారిణిగా నిలిచింది.

# వరుసగా నాలుగు వికెట్లతో వరల్డ్ రికార్డు

2022 ఇంగ్లాండ్-వెస్టిండీస్ మ్యాచ్‌లో జాసన్ హోల్డర్ కేవలం నాలుగు బంతుల్లోనే నాలుగు వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. ఇంగ్లాండ్‌కు ఐదు బంతుల్లో 18 పరుగులు అవసరమైన సమయంలో, హోల్డర్ అద్భుతమైన బౌలింగ్‌తో మలింగ రికార్డును బ్రేక్ చేశాడు. ముఖ్యంగా నాలుగో వికెట్ తీసిన తీరు క్రికెట్ అభిమానులందరినీ ఆశ్చర్యపరిచింది. వివరాల్లోకి వెళ్తే..! 2022లో ఇంగ్లాండ్, వెస్టిండీస్ జట్ల మధ్య జరిగిన ఒక ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో వెస్టిండీస్ బౌలర్ జాసన్ హోల్డర్ అసాధారణమైన ప్రదర్శన కనబరిచాడు. ఇంగ్లాండ్ జట్టు గెలవడానికి చివరి ఐదు బంతుల్లో 18 పరుగులు చేయాల్సి ఉన్న సందర్భంలో, హోల్డర్ బౌలింగ్ చేయడానికి వచ్చాడు. అతను వేసిన రెండో బంతిని బ్యాట్స్‌మెన్ సిక్స్ కొట్టాలని ప్రయత్నించినా, బౌండరీ వద్ద ఉన్న ఫీల్డర్ అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఇది మొదటి వికెట్‌గా నమోదు కాగా.. ఆ తర్వాత మూడు, నాలుగు బంతులకు కూడా బ్యాట్స్‌మెన్‌లు క్యాచ్ అవుట్ అవ్వడంతో హోల్డర్ వరుసగా మూడు వికెట్లు సాధించాడు. ఈ మూడు వికెట్ల తర్వాత తాను హ్యాట్రిక్ సాధించానని హోల్డర్ భావించాడు. అయితే, తదుపరి డెలివరీలో మరింత ఊహించని సంఘటన చోటు చేసుకుంది. హోల్డర్ యార్కర్ వేయగా, అది బెయిల్స్‌ను తగిలింది. ఈ అనూహ్య పరిణామంతో నాలుగో వికెట్ లభించింది. ఈ నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీయడంతో జాసన్ హోల్డర్ లసిత్ మలింగ రికార్డును బద్దలు కొట్టి, క్రికెట్ చరిత్రలో ఒక అద్భుతమైన ఘనతను నమోదు చేశాడు.

# ప్రొఫెషనల్ మీటింగ్‌ను పుకార్లుగా మార్చారు



భారత్ క్రికెట్ చరిత్రలో యువరాజ్ సింగ్ పేరు ఒక సంచలనం. మైదానంలో సిక్సర్ల వర్షం కురిపించినా, ప్రాణాంతక క్యాన్సర్‌ను జయించి తిరిగి వచ్చినా, ఆయన ఒక పోరాట యోధుడిగా నిలిచారు. అయితే రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో యువరాజ్ కేవలం తన ఆట వల్ల మాత్రమే కాకుండా, గాసిప్ కాలమ్స్‌లో వచ్చే వార్తల వల్ల కూడా వార్తల్లో ఉండే వారు. తాజాగా తన వ్యక్తిగత జీవితంపై దశాబ్దాలుగా ప్రచారంలో ఉన్న కొన్ని తీవ్రమైన పుకార్లను యువరాజ్ పటాపంచలు చేశారు. టెన్నిస్ స్టార్ సానియా మీర్జా నిర్వహిస్తున్న సర్వింగ్ అప్ విత్ సానియా అనే యూట్యూబ్ షోలో పాల్గొన్న ఆయన మీడియా సృష్టించిన మిస్టరీల వెనుక ఉన్న అసలు నిజాన్ని బయటపెట్టారు. యువరాజ్ సింగ్ తన ఆట రోజుల్లో ఎదుర్కొన్న అత్యంత వివాదాస్పద కథనాలలో ఒకటి మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఆయన ఒక అజ్ఞా యువతిని కలిశారని రాయడం అప్పట్లో ఇది పెద్ద సంచలనంగా మారింది. అయితే. ఆ మిస్టరీ గర్ల్ ఎవరు అన్న ప్రశ్నకు యువరాజ్ ఇప్పుడు సమాధానం ఇచ్చారు. ఆమె మరెవరో కాదు, యువరాజ్ సింగ్ మేనేజర్." నేను అప్పుడే ఆమెను కలిసి పని చేయడం ప్రారంభించాను. నేను నా మేనేజర్‌ని అనుకోకుండా కలిశాను. ఆమెను పలకరిస్తూ కౌగిలించుకున్నాను. మీరు ఎవరినైనా కలిసినప్పుడు ఇచ్చే సాధారణ కౌగిలింత అది. కానీ మీడియా దాన్ని మ్యాచ్ మధ్యలో జరుగుతున్న ప్రేమ వ్యవహారంగా చిత్రీకరించింది" అని యువరాజ్ సింగ్ గుర్తు చేసుకున్నారు. ఒక వృత్తిపరమైన పలకరింపును క్రమశిక్షణా రాహిత్యంగా మార్చడం తనను ఎంతగా నిరాశరిచిందో ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా ప్రతికూల లేదా వివాదాస్పద వ్యాఖ్యలు చేయకపోతే ప్రజలు చదవరని వారు భావిస్తారు.

# వరుసగా సినిమాలతో ప్రభాస్ బిజీ









వరుసగా సినిమాలు పూర్తి చేయడంలో ప్రభాస్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ సాగుతుండగా, 'కల్కి2' సినిమానీ పట్టాలెక్కించాలని నిర్ణయించారు. విజయవంతమైన 'కల్కి 2898 ఏడీ'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమే 'కల్కి 2'. నాగ్ అశ్విన్ కొంతకాలంగా ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్ని చేస్తూ వస్తున్నారు. వచ్చే నెలలోనే ప్రారంభం కానున్న ఈ సినిమాకీ ప్రభాస్ కొన్ని రోజులు డేట్స్ కేటాయించినట్టు తెలుస్తోంది. అంటే... మళ్లీ మూడు సినిమాల్ని ఒకేసారి ముందుకు నడిపిస్తారన్నమాట. 'ది రాజాసాబ్' ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆయన కొత్త సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశంలో ఉన్నట్టు తెలుస్తోంది. నిజానికి ఒక సినిమా పూర్తయ్యాక మరొక సినిమా అనే పద్ధతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టేశారు ప్రభాస్. ఆయన కొంతకాలంగా ఒకేసారి రెండు, మూడు చొప్పున సినిమాల్ని ముందుకు నడిపిస్తున్నారు. 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉన్న సమయంలోనే, 'కల్కి 2898 ఎ.డి', 'ఫౌజీ' సినిమాల్నీ చేశారు. దేశవ్యాప్తంగా బలమైన మార్కెట్ ఉన్న ఆయన కోసం పలు కథలు సిద్ధం అవుతున్నాయి. అన్నీ కూడా పాన్ ఇండియా స్థాయిలో, భారీ హంగులతో రూపొందుతున్న కథలే. ఏడాదికి రెండు సినిమాలైనా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఆయన ఆయా ప్రాజెక్టుల్ని వెంట వెంటనే పట్టాలెక్కిస్తూ వాటి కోసం డేట్లు కేటాయిస్తున్నారు.





# ఒప్పుకోకుంటే లేచి పోదామనుకున్నాం

## పెళ్లి వార్తలపై షికింగ్ విషయాలు చెప్పిన కీర్తి సురేశ్

'మహానటి' కీర్తి సురేష్ తన చిన్ననాటి స్నేహితుడు, లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోనీ తట్టిల్‌ను ప్రేమ వివాహం చేసుకుని అభిమానులను సర్ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా తన ప్రేమ, పెళ్లికి సంబంధించిన కొన్ని షాకింగ్ విషయాలను కీర్తి సురేష్ తాజాగా పంచుకుంది. తాము 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నామని, ఒకానొక దశలో తమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోతే 'లేచిపోయి' పెళ్లి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. తమ పెళ్లి ఇంత వైభవంగా, అందరి సమక్షంలో జరుగుతుందని తాము అస్సలు ఊహించలేదని, కానీ చివరికి పెద్దల అంగీకారంతో గోవాలో కుటుంబ సభ్యుల మధ్య తమ వివాహం వేడుకగా జరిగిందని కీర్తి పేర్కొంది. పెళ్లి సమయంలో జరిగిన భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఎప్పుడూ చాలా ధైర్యంగా, దృఢంగా ఉండే ఆంటోనీ తాళి కట్టే సమయంలో తొలిసారి ఎమోషనల్ అయ్యాడని ఆమె తెలిపింది. ఆయన కళ్లలో నీళ్లు చూడటంతో తాను కూడా భావోద్వేగానికి లోనయ్యానని, 15 ఏళ్ల నిరీక్షణ కేవలం 30 సెకన్ల మంగళసూత్ర ధారణతో ఒక అందమైన బంధంగా మారిందని కీర్తి ఆనందం వ్యక్తం చేసింది. ఆ క్షణం ఒక కల నిజమైనట్లు అనిపించిందని, ఆ ఆనందంలో కన్నీళ్లు ఆగలేదని ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేష్ తన వైవాహిక జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, వరుస సినిమాలతో కెరీర్ పరంగా కూడా దూసుకుపోతోంది.

# అమ్మా నీ ఆశీర్వాదమే నా బలం తల్లి అంజనాదేవి పుట్టినరోజు చిరు పోస్ట్

పదవులు, ఖ్యాతి, పేరు ఎంత ఉన్నా.. తల్లి ముందు మాత్రం ప్రతి కొడుకు చిన్నవాడే. అదే విషయాన్ని మరోసారి నిరూపించారు మెగాస్టార్ చిరంజీవి. కోట్లాది మంది అభిమానులకు ఆయన లెజెండ్ అయినా, తన తల్లి అంజనా దేవి ముందు మాత్రం ఒక సాధారణ కుమారుడిగా మారిపోతారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు అభిమానులను హత్తుకుంటోంది. జనవరి 29 అంజనా దేవి పుట్టినరోజు కావడంతో, చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. 'అమ్మా.. నీ ఆశీర్వాదమే నా బలం. పుట్టినరోజు శుభాకాంక్షలు' అంటూ ఎక్స్ లో ఓ ఎమోషనల్ మెసేజ్‌ను పంచుకున్నారు. ఈ సందేశంతో పాటు ఒక ప్రత్యేక వీడియోను కూడా అభిమానులతో షేర్ చేశారు. ఆ వీడియోలో మెగా కుటుంబ సభ్యులందరితో కలిసి అంజనా దేవి గడిపిన అరుదైన క్షణాలు, కుటుంబ వేడుకల ఫోటోలు, మధురమైన జ్ఞాపకాలు కనిపిస్తున్నాయి. ఈ విజువల్స్ అభిమానులను మాత్రమే కాదు, సామాన్య ప్రేక్షకులను కూడా భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. వీడియో విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ అంజనమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి తన తల్లిపై ఉన్న ప్రేమను ఎప్పుడూ దాచుకోరు. ప్రతి ఏడాది ఆమె పుట్టినరోజు, మదర్స్ డే వంటి సందర్భాల్లో తప్పకుండా ఆమెను గుర్తు చేసుకుంటారు. షూటింగ్‌లు, రాజకీయ కార్యక్రమాలు, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా.. తల్లితో సమయం గడపడానికి చిరు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని సన్నిహితులు చెబుతుంటారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, ఓర్పు, సహనం వంటి గుణాలు తన తల్లి నుంచే నేర్చుకున్నానని చిరంజీవి పలు సందర్భాల్లో వెల్లడించారు. మెగా కుటుంబానికి అంజనా దేవి ఒక అండగా, ధైర్యంగా ఉంటారని చిరు ఎప్పుడూ చెబుతుంటారు. గత ఏడాది కూడా ఆమె పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.





# హైప్ క్రియేట్ చేసినా..ప్రేక్షకులు ఆదరిస్తారా అన్నదే ముఖ్యంసినిమాల తీరుపై నటుడు విజయ్ సేతుపతి కామెంట్స్

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ యాక్టర్ విజయ్ సేతుపతి. ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి గాంధీ టాక్స్ సినిమాలో నటిస్తున్నాడు. సాదాసీదా నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఈ టాలెంటెడ్ నటుడి స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు మక్కళ్ సెల్వన్. ఈ రోజుల్లో చాలా మంది యాక్టర్లు, డైరెక్టర్లు తమ సినిమాలు ప్రేక్షకులను ఆకర్షించేందుకు హైప్ క్రియేట్ చేసేందుకు ఏదో ఒక విషయాన్ని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తుంటారని తెలిసిందే. విజయ్ సేతుపతి తన అప్‌కమింగ్ మూకీ సినిమా 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడాడు.. డైలాగ్స్ లేకుండా ఎమోషన్స్‌తో ప్రేక్షకులతో దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్నారు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి. ప్రేక్షకులకు వినోదం కోసం థియేటర్లకు వస్తారు కాబట్టి ఫిల్మ్‌మేకర్స్ ప్రేక్షకులు అర్థం చేసుకోలేని విధంగా సినిమా తీయొద్దని సూచించాడు విజయ్ సేతుపతి. ఓ వైపు ప్రయోగాలకు వెల్ కమ్ చెబుతూనే.. సినిమా ఉండకూడదని అన్నాడు విజయ్ సేతుపతి. గాంధీ టాక్స్ స్పెషల్ సినిమా ఏం కాదు..